గురువారం
11.9.2025
సంపుటి : 21
సంచిక : 357
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ➤ 2వ పేజీలో..

## సూపర్ సిక్స్‌ను సూపర్

# హిట్ చేశాం

### సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు



- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
- సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
- రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తే ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ
- అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు

**అనంతపురం, (నినాదం):** సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.' సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. ➤ 2వ పేజీలో..



## గ్రామీణ రోడ్లకు

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

- ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు
- గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
- అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ సిక్స్–సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమిస్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయల సీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు..

## ట్రంప్ సుంకాలతో

# ఎదురుదెబ్బలు

- అమెరికన్ వ్యాపారవేత్తల ఆందోళన
- మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్
- భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన



**వాషింగ్టన్:** ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుం డటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. ➤ 2వ పేజీలో..

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి



### అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

### గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ, (నినాదం):** సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను 2

## ఆర్మీ గుప్పట్లోకి

# నేపాల్ పాలన

- రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



**ఖాట్మండ్:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రో ల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్–జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలు చేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో ➤ 2వ పేజీలో..

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

### మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు

భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



2

## సూపర్ సిక్స్ ఓ అట్టర్

# ఫ్లాప్ సినిమా



- ఆడని సినిమాకు విజయోత్సవాలా?
- రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు
- అబద్ధాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట
- అనంతపురం సభపై జగన్ విమర్శలు

**అమరావతి, (నినాదం) :** కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ➤ 2వ పేజీలో..

## దాడికి గురవుతున్న

# ప్రజాస్వామ్యం

- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఇసి విఫలం
- బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం
- సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా



మిగతా 2వ పేజీలో...

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి



2

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ, (నినాదం) :** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర



### సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు–కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు–న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు ➤ 2వ పేజీలో..

## దాడికి గురవుతున్న
# ప్రజాస్వామ్యం

**తిరువనంతపురం :** దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ- సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భారత దేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు-న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు-న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనం ఆదర్శంగా నివాలని, కమ్యూనిస్ట్ విలువలు మరియు నైతికతను బలోపేతం చేయాలని అన్నారు.

## ప్రజాస్వామ్యం పట్ల
# ఆ ఇద్దరికీ గౌరవం లేదు

**గాంధీనగర్ :** బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభాయ్‌పటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్
# కష్టాలకు చెక్ పెట్టాలి

హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే
# బిఆర్ఎస్ జైత్రయాత్ర

వెల్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం

స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ది పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతు న్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

# ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికాకు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

# సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచా ట్లు పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా..

ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుం టూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్. జగన్ ధ్వజమెత్తారు.

# నేపాల్‌లో చిక్కుకున్న వారి కోసం ఆరా

### అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్ - అనంత పర్యటన రద్దు చేసుకుని ఇక్కడే మకాం

అమరావతి:మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దయ్యింది. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రులను సురక్షితంగా ఏపీకి తీసుకురావడంపై దృష్టి సారించడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ కూడా ఈ సభ కోసం అనంతపురం వెళ్లాల్సి ఉంది. కానీ నేపాల్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీవాసులను రాష్ట్రానికి తీసుకురావడంపై నారా లోకేశ్ దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని అమరావతి సచివాలయంలోని రియల్ -టైమ్ గవర్నెన్స్ సెంటర్‌కు ఆయన వెళ్లారు. అందులో ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వార్ రూమ్‌లో సంబంధిత ఆర్టీజీఎస్ అధికారులతో కలిసి నారా లోకేశ్ సమన్వయం చేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నంబర్ ఏర్పాటు- చేసి పరిస్థితిని, నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలను సేకరించ నున్నారు. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో వారిని తక్షణమే రాష్ట్రానికి తీసుకురానున్నారు. మంగళగిరి వాసులు నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన ఘటనపై స్పందించారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో 8 మంది మంగళగిరి వాసులు తలదాచుకుని ఉన్నారు. బాధితులు మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. బాధితులు తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేసినట్లు- తెలిపారు. ప్రస్తుతం వారి వద్ద మరో 40 మంది తెలుగువాసులు కూడా తలదాచుకున్నారని తెలిపారు. ఈ



విషయమై.. ఖాట్మండు ఎయిర్ పోర్టుకు కిలోమీటర్ల దూరంలోనే మీరు తలదాచుకున్న హోటల్ ఉంది. ఆందోళన చెందవద్దు, తాము క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరివాసులతో పాటు- రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కూడా టచ్‌లో ఉంటారని లోకేష్ తెలిపారు. ఈ కేసుపై ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మిలతో కలిసి మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. మొత్తం 241 మంది తెలుగు వాసులు నేపాల్‌లో చిక్కుకుపోయారని అధికారులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ఇందుకు సంబంధించి నేరుగా భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించి రాష్ట్రానికి తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

## గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకు న్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## పొరుగుదేశాల్లో ఏం
# జరుగుతందో చూడండి

ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

## 12న ఉపరాష్ట్రపతి
# రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

# టిటిడి ఇవోగా సింఘాల్ బాధ్యతలు

## రంగనాయక మంటపంలో వేదాశీర్వచనం

తిరుమల : టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఈవోగా ప్రమాణం చేశారు. రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కాలినడక మార్గంలో వస్తున్నప్పుడు భక్తులు కొన్ని సమస్యలు దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించి మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబు నాయుడు తనకు సూచించారన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆయన సూచనల మేరకు తన సేవలను విస్తృతం చేస్తానని, సామన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఇదిలావుంటే బదిలీ అయిన ఈవో శ్యామలరావుకు ఆలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ.. పూర్వ జన్మ సుకృతం ఉంటే తప్ప తితిదే ఈవోగా పనిచేసే భాగ్యం కలగదన్నారు. తనకు ఈవోగా పనిచేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 14 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు- చెప్పారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు, అభివృద్ధి చేపట్టినట్లు- వివరించారు. బోర్డు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE CUM VII ADDL.METROPOLITAN MEGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYAT NAGAR
O.S.No. 751 OF 2025

Between:
1. Sudharsanam Venkata Dathu Kumar and Another ...Plaintiffs

And
1.M.R.O, Abdullapurmet Mandal, Abdullapurmet, Rangareddy Dist.
2. All Concerned ... Defendants

To
ALL CONCERNED(D2)

NOTICE

Whereas, the above named plaintiffs have instituted above said suit for declaration to declare plaintiffs as Legal heirs of the Late Sudharsanam Shyamala Devi in respect of her property. The Hon'ble Addl.Junior Civil Judge Cum VII Addl.Metropolitan Magistrate, Ranga Reddy District, was pleased to take up the matter and have directed us to publish the said notice against the Defendant No.2 herein. Any concerned Authority or office or persons or person, having any objection with regard to the above mentioned suit or against the Plaintiffs claim herein are requested to raise the same appearing before the Hon'ble Court on the next date of hearing. The next date of hearing is fixed on 09-10-2025 at 10:30 am. In the event of your absence, the case will be decided, as per law.

BY THE ORDER OF THE COURT
// Sd/-
P.KOTI REDDY,
Office Address:
Advocate.
2-2-1105/37/E,K.P.J.Home, Opp. Lane of Vishwakarma Timber Mill, Tilaknagar, Amberpet, Hyderabad - 500 044.

# ఆంటీ సూసైడ్ మెంటల్ హెల్త్ బూట్ అనే ఆప్‌ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

రాష్ట్ర ఈజిసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్



**మల్హర్ సెప్టెంబర్ 10 (నినాదం):** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ సందర్భంగా కృత్రిమ మేధస్సు( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ను ఉపయోగించుకొని హోప్ ఏఐ ఆంటీ సూసైడ్ మెంటల్ హెల్త్ బూట్ అనే ఆప్ ను తెలంగాణ ఐటి హబ్ హైదరాబాదులో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ యాప్ ప్రపంచంలోనే మొదటిదని ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న వ్యక్తి పూర్తి మానసిక స్థితిని అర్థం చేసుకొని ఆత్మహత్య నిర్ణయాన్ని వాయిదా వేయడానికి అతని యొక్క సమస్యను పూర్తిగా వెన్నంటి ఉండి బాధితులతో మాట్లాడుతూ పరిష్కారం దిశగా ఈ యాప్ పని చేస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడి లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని వారి సమస్యకు పరిష్కారాన్ని ఈ కృత్రిమ మేధస్సు యాప్ పనిచేస్తుందని ఈ యాప్ సమాజానికి చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజిసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్. జయశంకర్ జిల్లా బికాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్య. కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ భీముని సారయ్య మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగవెల్లి సంతోష్. భూక్య మోహన్ చుంచుల ఓదేలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఘన సన్మానం

**పాఠశాలలో మౌలిక సదుపాయాలు పరిశీలించిన భరద్సింహారెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం లో గల ప్రభుత్వ హైస్కూల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషికి గుర్తింపుగా బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి ఘనంగా సన్మానించారు.అదే సందర్భంలో కుత్బుల్లాపూర్ హైస్కూల్, ప్రాథ మిక పాఠశాలలను సందర్శించి, పాఠశాలలోని మౌలిక సదుపాయా లను, మధ్యాహ్న భోజన పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భారత్ సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావిభారత పౌరులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యతను మరింత పెంచుకోవాలని సూచించారు. ప్రపంచంలో గురువులు అందించే సేవ మరువలేనిదని అది దేనికి సాటి రాదని ఆయన వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు తాము



బోధించే విద్యార్థులందరూ లక్ష్యసాధనలో సఫలీకృతులు అయ్యేవిధంగా తీర్చిదిద్దాలని సూచించారు.

# ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**సిద్దిపేట నంగునూరు (నినాదం) :** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి జన్మదిన సందర్భంగా సురభి మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు బిఆర్ఎస్ బిఆర్ఎస్వీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అడుగు జాడల్లో నడుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తు ప్రజలకు అందుబాటులో ఉండి నంగునూరు మండలం లో బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ నేడు మండలంలో రైతులకు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతున్న నాయకులు సోమిరెడ్డి అని అన్నారు ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజల ఆశీస్సులు హరీష్ రావు నాయకత్వంలో ఉన్నత పదవులు సాధించలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్వి బిఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 10 (నినాదం):** హనుమ కొండ జిల్లా భీమదేవ పల్లి మండలం ముల్క నూర్ పోలీసులు అను మతులు లేకుండా తరలి స్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నారు. ముల్క నూర్ గ్రామానికి చెందిన వల్లపు శేఖర్ అనే వ్యక్తి ఏ రకమైన అనుమతులు లేకుండా ఇసుకను తరలి స్తుండగా పట్టుకుని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు.

## మరకత శ్రీలక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 10 (నినాదం) :** అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజీ గూడ డైరి ఫాం రోడ్డులో వెలిసిన ప్రపంచ ప్రసిద్ధమరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం శ్రీవారికి పూజలు ప్రత్యేక హోమ పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యని ర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ 22 సెప్టెంబర్ సోమవారం 20 25 నుండి 2 అక్టోబర్ 20 25 గురువారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల లో అమ్మవారు వివిధ అలంకార రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. రోజువారీ పూజలో భాగంగా భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు అరవిందో, గీత ప్రియ, శ్రియ, సిద్ధు, వెంకట్రావు,భక్తులు పాల్గొన్నారు

## గల్లంతైన కార్మికుడి మృతదేహం లభ్యం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కేటీపీపీ 500 మెగావాట్ల మొదటి దశ ప్లాంట్ సంపులో ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతైన అర్జున్ కార్మికుడు తన్నీరు సురేష్ మృతదేహం లభ్యమైంది. గణపురం మండలం చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో కొంపెల్లి గ్రామానికి చెందిన తన్నీరు సురేష్ అనే అర్జున్ కార్మికుడు మృతి చెందాడు. మంగళవారం విధులకు హాజరైన సురేష్ ప్రమా దవశాత్తు సంపులో జారిపడి గల్లంతు కాగా బుధవారం ఆతని మృతదేహం లభ్యమైనది. ఈ మేరకు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ సైనికుడే

**బీఆర్ఎస్ మండల కన్వీనర్ మార్క రాము గౌడ్**



**మహాముత్తారం, సెప్టెంబర్ 10(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్త పార్టీ సైనికుడేనని మండల కన్వీనర్ మార్క రాముగౌడ్ అన్నారు. బుధ వారం మహాముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో మండలంలో ఏ పి పదవులను పోటీ చేస్తారో అభ్యర్థులను గెలిపించేందుకు తెలియజేయాలని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథ కాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.

# యూరియా అందక ఇబ్బంది పడుతున్న రైతులు

**యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 10 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత వల్ల గత నెల నుండి రైతులు ఆగ్రో సెంటర్ వద్ద పట్టేదార్ పాస్ బుక్ మాపింది లోకెన్ తీసుకొని ఉదయం 6 గంటలకు నుండి సాయంత్రం 7 గంటల వరకు తిండి నిత్య లేక ఆరోగ్యం సహకరించక వృద్ధులు ,వికలాంగులు, మహిళలు యూరియా కోసం పడిగాపులు కాస్తూ కొన్ని ప్రాంతాలలో మహిళలు కొట్టుకోవడం మరికొన్ని ప్రాంతాలలో రైతులు నిలబడే ఓపిక లేక చెప్పులు లైన్లలో పెట్టడం జరుగుతుందని. యూరియా కొరత తెలంగాణ ప్రాంతంలో 33 జిల్లాలలో కొరత విపరీతంగా ఉంది కేంద్ర ప్రభుత్వం రైతులపై కక్షగట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని ఆరోపించడం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియాను రాజకీయంగా వాడుకో వడం మంచిది కాదు ఎందుకంటే యూరియా పంపిణీ చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం బిజెపి నాయకులు ధర్నాలు,రాస్తారోకోలు చేయడం ఎంతవరకు సమంజసం ఇప్పటికైనా బిజెపి ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి యూరియా కొరత లేకుండా తెలంగాణ ప్రజలకు ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నా .రైతే రాజు అనే ప్రభుత్వాలు రైతులను గోసపెడుతూ ఇబ్బందుల గురి చేస్తూ కొన్ని నెలల నుండి ఒక ఎకరానికి ఒక యూరియా బస్తా కొసం పడిగాపులు కాస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం పై సొంతపార్టీ నాయకులు పొంతనం యూరియాను రైతులకు అందించాలని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజకీయ క్రీడలో భాగంగా ఈ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రైతులను అరిగోసకు గురిచేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

## మినీ టాక్సీ యూనియన్ అధ్యక్షుడిగా కుమారస్వామి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 10 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం ముల్కనూర్ లోశ్రీ శ్రీ వీరభద్ర అసోసియేషన్ మినీ టాక్సీ డ్రైవర్ యూనియన్ లో బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు దొంతర వేణు కుమార్ స్వామి,గౌరవ అధ్యక్షుడు పివుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తుమ్మల సంపత్, అను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ, యూనియన్ లో ప్రతి ఒక్క డ్రైవర్ కు అతని సమస్యలు తన సమస్యగా యూనియన్ తరఫున నుండి ప్రతి ఒక్క డ్రైవర్ కుటుంబానికి ఆపద సమయంలో సహాయ సహకారాలు అందిస్తూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండి ఐకమత్యంతో ఉంటామని తెలిపారు శ్రీ శ్రీ వీరభద్ర మినీ టాక్సీ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా క్యాషియర్ గా ఎండి అజ్జు కార్యదర్శి చీరాల సుధాకర్



ఎన్నికయ్యారు పాలకవర్గ సభ్యులు అరకాల చేరాలు ఈశ్వర్ అపుల రమేష్ మిట్టపల్లి రమేష్ నాగేంద్రబాబు సాగర్ చంటి కార్యక్రమంలో పాల్గొన్నారు.


बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**బషీర్‌బాగ్ బ్రాంచ్,**
3-5-822 మరియు 3-5-822/బి, గ్రౌండ్ ఫ్లోర్, బషీర్‌బాగ్ నుండి కింగ్ కోటి దారి, హైదరాబాద్-500063
టెలి: 040-23234673/23237370

BSB/ADV/SARFAESI/2025-26/6, Date: 02.09.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
దిగువ నోటీసు 02.09.2025న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపగా బట్వాడా కానందున వారాపత్రికలలో ప్రచురించడమైనది.

**దిగువవారికి, (1) శ్రీమతి కొంపెల్లి కల్పన భర్త కొంపెల్లి లక్ష్మి నర్సయ్య,** ఫ్లాట్ నెం. 206, రెండవ అంతస్తు, ఎస్ఎస్ఎం రెసిడెన్సీ, సత్య నగర్, న్యూ మారుతీ నగర్, కొత్తపేట, ఉప్పల్ మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500060 మరియు డి.నెం. 16/11/511/10/286, మొదటి అంతస్తు, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ-500036. **(2) శ్రీ కొంపెల్లి లక్ష్మి నర్సయ్య,** ఫ్లాట్ నెం. 206, రెండవ అంతస్తు, ఎస్ఎస్ఎం రెసిడెన్సీ, సత్య నగర్, న్యూ మారుతీ నగర్, కొత్తపేట, ఉప్పల్ మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500060 మరియు డి.నెం. 16/11/511/10/286, మొదటి అంతస్తు, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ-500036.

1. మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం **రూ. 40,00,000/-.** ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మరియు వాటికి చెల్లించవలసిన బకాయిలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | ఖాతా నెం. | మంజూరైన పరిమితి | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| గృహ రుణము | 860175110000078 | రూ. 40,00,000.00 | రూ. 42,54,093.95 + 01.08.2025 నుండి దానిపై వసూలు చేయని వడ్డీ, నెలవారి చెల్లింపులతో కలిపి వడ్డీ మరియు మీరు తిరిగి చెల్లించే వరకు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు. |
| | మొత్తం | రూ. 40,00,000.00 | రూ. 42,54,093.95 + వసూలు చేయని వడ్డీ |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/అస్సెట్స్ వివరాలు).
**ఎ. స్థిరాస్తి యొక్క తనఖా:**
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, ఎల్.బి. నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, కొత్తపేట, న్యూ మారుతీ నగర్, బ్లాక్ నెం. 5 వద్ద సర్వే నెం. 78/2/ఎలో మొత్తం 2100 చ॥గ॥లు లేదా 1755.6 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 42 చ॥గ॥లు లేదా 35.11 చ॥అ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి ఎస్ఎస్ఎం రెసిడెన్సీ ఖాళీ భూమితో నిర్మించబడిన 1404 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ప్లింత్ ఏరియా: 1010 చ॥అ॥లు) గల ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కవర్‌చేయబడిన రెండవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 206 యావదాస్తి. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: మెస్సర్స్ జనప్రియ ఇంజనీర్స్ సిండికేట్ యొక్క భూమి, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు, తూర్పు: సర్వే నెం. 78/2/ఎలోని భూమి, పడమర: యజమానుల ఆస్తి భూమి. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 206 సరిహద్దులు:** ఉత్తరం: స్టెయిర్‌కేస్ & ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 205 & డక్ట్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4991/2018 తేది: 13.03.2018, ఎస్ఆర్ఓ ఉప్పల్ వద్ద రిజిస్టర్డ్ చేయబడింది. EQM: 13.03.2018, MOD డాక్యుమెంట్ నెం. 5530/2018 తేది: 21.03.2018, ఎస్ఆర్ఓ ఉప్పల్.
పైన పేర్కొన్న షెడ్యూల్డ్ ఆస్తిని శ్రీమతి కొంపెల్లి కల్పన ఖాతాకు తనఖా పెట్టారు, దీని మొత్తం బకాయిలు రూ. 42,54,093.45 + 01.08.2025 నుండి దానిపై వసూలు చేయని వడ్డీ, నెలవారీ చెల్లింపులతో కలిపి వడ్డీ మరియు మీరు తిరిగి చెల్లించే వరకు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాలను అనుసరించి **30.08.2025** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద **ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా** మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి **రూ. 42,54,093.95** + 01.08.2025 నుండి దానిపై వసూలు చేయని వడ్డీ, నెలవారీ చెల్లింపులతో కలిపి వడ్డీ మరియు మీరు తిరిగి చెల్లించే వరకు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయములు, మీరు తిరిగి చెల్లిచేంతవరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణ బకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీచేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయ ప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావలసిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాలవ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టేండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ అస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలసిన అవసరం లేదు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
తేది: 02.09.2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అని పిలిచేవారు)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీస్: డి.నం. 4-11430/1బి, 1వ అంతస్తు, నేషనల్ ఫంక్షన్ హాల్ దగ్గర, డివికె రోడ్, నల్గొండ-508001

**లాంఛన ప్రాయంగా స్వాధీనతా ప్రకటన**
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులోని తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **10 సెప్టెంబర్, 2025న లాంఛనప్రాయ స్వాధీనత** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) భీమనౌని సైదులు, తండ్రి బీరయ్య,** వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 6-2-96/22ఇఎస్. లెన్‌స్వామి కాలనీ, నల్గొండ-508001, సెల్: 9705623611. **2) భీమనబోయిన సత్య, భర్త భీమనబోయిన సైదులు,** వయస్సు: 35 సంవత్సరాలు వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం. 6-2-496/22, సూర్యనగర్, మీర్ బాగ్ కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ-508011. **3) గుర్రం చందు తండ్రి గుర్రం శంకరయ్య,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, సి/122, ఎస్ఎల్‌బిసి కాలనీ, సాగర్ రోడ్, గంధంవారి గూడెం, నల్గొండ-508001, సెల్: 6301395169. | **రూ. 46,79,655/-** (రూపాయలు నలభై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల యాభై ఐదు మాత్రమే) |

**NLGNDTF2406290020** - **స్థిరాస్తి వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: భీమనబోయిన సత్య డాక్యుమెంట్ నెం. 5404/2024,** నల్గొండ జిల్లా, కొండమల్లెపల్లి గ్రామం మరియు మండలంలో గల సర్వే నెం. 198/సి (భాగము)లో ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 138లో నిర్మించిన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ 605.00 చ.అ.ల ప్లింత్ ఏరియా, 67.22 చ.గ.లు = 56.206 చ.మీ.ల విస్తీర్ణము, బ్లాక్ నెం. 1, గ్రామ పంచాయతీ డోర్ నెం. 3-1/4 గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 139, **పడమర:** ప్లాట్ నెం. 137, **ఉత్తరం:** 24' వెడల్పు అంతర్గత రోడ్డు, **దక్షిణం:** 15' వెడల్పు బైపాస్ లేన్ రోడ్.

| 22 | 1. శ్రీ బదే మియా షేక్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ హుస్సేన్ బానో ....సహ-దరఖాస్తుదారు, నివాసం: డి.నెం. 10-129, పెండ్యాల గ్రా॥, కంచికచెర్ల మం॥, ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ - 521185. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000843. రూ. 6,50,000/-. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 6,46,750/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇంతకుముందు కృష్ణా జిల్లా, ప్రస్తుత ఎన్.టి.ఆర్. జిల్లా, కంచికచెర్ల ఉప జిల్లా, కంచికచెర్ల మండలం, పెండ్యాల గ్రామ పంచాయతీ ప్రాంతం, పెండ్యాల గ్రామం, ఆర్.ఎస్.నెంబర్. 5/1సి, ఆర్‌సిసి దాబా ఇంటితో పాటు 151 చదరపు గజాల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: షేక్ రహీమ్ సామియా ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు, పడమర: షేక్ బదే ఇల్లు, ఉత్తరం: పి. సత్యనారాయణ ఇల్లు. | | |
| 23 | 1. శ్రీ బాబూరావ్ మొంత ....రుణగ్రహీత, 2. శ్రీమతి రహేలు మొంత ....సహ-దరఖాస్తుదారు, నివాసం: డి.నెం. 5-197, పొన్నూర్, ఆంధ్రప్రదేశ్ - 522315. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A00000436. రూ. 5,50,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,37,440/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, పొన్నూరు ఉప జిల్లా, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా నండూరు గ్రామం సర్వే నెం. 261/5లో 145.2 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి ఇంటితో పాటు ఎసిసి షెడ్, ఆర్‌సిసి 242 చదరపు అడుగులు, 275 చదరపు అడుగులు ఎసిసి షెడ్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తమలపాకుల అంకయ్య ఇంటి స్థలం 33 అడుగులు, దక్షిణం: గొల్లముడి మోషే ఇల్లు 40 అడుగులు, పడమర: పంచాయతీ బజార్ 33 అడుగులు ఉత్తరం: పంచాయతీ బజార్ 40 అడుగులు. | | |
| 24 | 1. శ్రీ బాబు రావ్ సిరింగి ....రుణగ్రహీత, 2. శ్రీమతి సిరింగి మున్ని ....సహ-దరఖాస్తుదారు, నివాసం: 53-4-77, ఆర్‌సిఎం చర్చి దగ్గర, క్రీస్తురాజుపురం, కృష్ణ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000910. రూ. 8,35,000/-. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 8,12,181/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎన్.టి.ఆర్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ నగరం, క్రీస్తురాజుపురం, గుణదలలోని ఆర్.ఎస్. నెం. 413/ఎఫ్ లోని ఆర్.సిసి భవనంతో పాటు 40 చదరపు గజాల స్థలం యావదాస్తి. డి.నెం. 53-4-77, తూర్పు: సిరింగి మున్ని, కె. రజని ఆస్తులు -27.7 అడుగులు, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ - 13.0 అడుగులు, పడమర: లాం ఉషా రాణి, కొమరవల్లి సలోమి ఆస్తులు -27.7 అడుగులు, ఉత్తరం: 4 అడుగుల వెడల్పు గల జాయింట్ రోడ్ మరియు బచ్చలకూరి విజయ్ కుమార్ ఆస్తి -13.0 అడుగులు. | | |
| 25 | 1. శ్రీ బాలి రామిశెట్టి ....రుణగ్రహీత, 2. శ్రీమతి దుర్గ మణి రామిశెట్టి ....సహ-దరఖాస్తుదారు, నివాసం: ఇంటి నెం. 3-3, మెయిన్ రోడ్, ఆనంద నిలయం, నల్లజెర్ల, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534112. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A000000709. రూ. 15,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 13,57,191/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, ద్వారక తిరుమల మండలం, ఎం. నాగులపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం. 244-1, 5వ బ్లాక్, 178.9/10 చదరపు గజాలు లేదా 150 చదరపు మీటర్ల స్థలం, డి.నెం. 5-124 కలిగిన ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 23 అడుగులు, దక్షిణం: కనుమోలు శ్రీనివాస్ రావుకు చెందిన స్థలం - 70 అడుగులు, పడమర: జీఎన్‌టి రోడ్డు - 23 అడుగులు, ఉత్తరం: మండెల్లి లక్ష్మికి చెందిన స్థలం - 70 అడుగులు, పైన పేర్కొన్న సరిహద్దుల స్థలంలో 178.9/10 చదరపు గజాలు లేదా 150 చదరపు గజాలతో పాటు ఆర్‌సిసి భవనము డోర్ నంబర్ 5-124, ఆస్బెస్టాస్ షీట్ షెడ్, బాత్రూమ్, తలుపులు, డోర్‌వేస్, కప్‌బోర్డ్‌లు, బాత్రూమ్‌లు, కరెంట్ సర్వీస్ నంబర్ 980, 1570 మొదలైన వాటితో పాటు మీటర్లు అన్ని సాధారణ మరియు సౌలభ్య హక్కులతో పాటు. | | |
| 26 | 1. శ్రీ అనిల్ కుమార్ మద్దుకూరి ....రుణగ్రహీత, 2. శ్రీ సాంబశివరావ్ మద్దుకూరి ...1వ సహ-దరఖాస్తుదారు, 3. శ్రీమతి లక్ష్మి కుమారి మొద్దుకూరి ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 7-17, ఆంధ్రప్రదేశ్ - 522611, కావూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522611. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000792. రూ. 6,75,000/-. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 6,60,226/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మండలం, కావూరు గ్రామ పంచాయితీ ప్రాంతం, కావూరు గ్రామంలో సర్వే నెం. 220లో 121 చదరపు గజాల స్థలంతో పాటు 450 చదరపు అడుగుల ఆర్‌సిసి మరియు 70 చదరపు అడుగుల ఎసిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మద్దుకూరి కమలమ్మ మరియు ఇతరుల ఇల్లు, దక్షిణం: మాదాల నాగేంద్రమ్మ ఇంటి స్థలం, పడమర: మద్దుకూరి వెంకటేశ్వర్లు ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ బజార్. | | |
| 27 | 1. అనిల్ కుమార్ కొరివి ....రుణగ్రహీత, 2. శ్రీమతి శ్రీలక్ష్మి కొరివి ....సహ-దరఖాస్తుదారు, నివాసం: 1-206, కొమెరపూడి, ఆర్‌సిఎం చర్చి ప్రక్కన, రూరల్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ - 522438. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000464. రూ. 10,00,000/-. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 10,36,302/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా-నరసరావుపేట ఆర్‌డి, సత్తెనపల్లి ఎస్‌డి-సత్తెనపల్లి మండలం-కొమెరపూడి గ్రామ పంచాయతీ పరిధి - కొమెరపూడి గ్రామ డి.నెం. 436/ఎ- విస్తీర్ణం 123.66 చదరపు గజాలు -డోర్ నెం. 1-206 -అసెస్మెంట్ నం. 1352 స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొరివి సుభాషిణి ఇల్లు, దక్షిణం: బజార్, పడమర: కాలువ, ఉత్తరం: కొరివి నీలాంబరం ఇల్లు. | | |
| 28 | 1. శ్రీ అఖిలేష్ జూపల్లి ....రుణగ్రహీత, 2. శ్రీమతి అస్మ ఫర్వీన్ షేక్ ....సహ-దరఖాస్తుదారు, నివాసం: డి.నెం. 32-40, 1వ లేన్, హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర, ఎంఆర్‌ఓ ఆఫీస్ ఎదురుగా, రంగన్నపాలెం, చిలకలూరిపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 522616. రుణ దరఖాస్తు నెం. AP/VWD/VJDA/A000000589. రూ. 9,90,000/-. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 9,18,079/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, చిలకలూరిపేట, చిలకలూరిపేట మునిసిపల్ ప్రాంతం, బ్లాక్ నెం. 32, 59.72 చదరపు గజాలు లేదా 49.93 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ భవనంతో కూడిన భవనం డి.నెం. 809/ఎ/సి, డోర్ నెం. 32-40, అసిస్టెంట్ నెం. 1020019952లో ఉన్న అన్ని సులభ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వడ్డని చిన్నాకు చెందిన ఆస్తి - 12.6 అడుగులు, దక్షిణం: గుంటి చిన్నాకు చెందిన ఆస్తి - 43 అడుగులు, పడమర: మున్సిపల్ బజార్ - 12.6 అడుగులు, ఉత్తరం: బొల్లాపల్లి దేవసహాయంకు చెందిన ఆస్తి - 43 అడుగులు. | | |
| 29 | 1. శ్రీమతి శ్రీ లత పూసల ....రుణగ్రహీత, 2. శ్రీ పూసల రవి కుమార్ ...సహ-దరఖాస్తుదారు, నివాసం: డి.నెం. 2-12, సాయి కాలనీ, కొత్తపేట విటిసి, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 523157. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000184. రూ. 8,30,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 7,53,264/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, చీరాల ఎస్ఆర్ఓ, చీరాల మండలం, ఈపురుపాలెం గ్రామం, బూర్లవారిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, బ్లాక్ నెం. 2, సర్వే నెం. 872లో 100 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 400 చ॥అ॥ల ఆర్‌సిసితో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము డోర్ నెం. 2-12, అసెస్మెంట్ నెం. 1123, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు ప్రక్కన ఉన్న ఆస్తి కాంపౌండ్ వాల్ - 17.00 అడుగులు, దక్షిణం: గల్లి పక్కన ఈ ఆస్తి కాంపౌండ్ వాల్ - 57.00 అడుగులు, పడమర: మొగిలి సుధాకర్ కు చెందిన ఆస్తి కాంపౌండ్ వాల్- 17.00 అడుగులు, ఉత్తరం: మొగిలి దీపిక కు చెందిన ఆస్తి - 57.00 అడుగులు. | | |
| 30 | 1. శ్రీ శీలం చిన్న అంజయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి శీలం రమా దేవి ...సహ-దరఖాస్తుదారు, నివాసం: డోర్ నెం. 9-34, గొల్ల పాలెం, కురిచేడు మం॥, ఎల్లం దేవాలయం వెనుక వైపు, వినుకొండ, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523304. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000185. రూ. 5,50,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,27,409/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు జిల్లా ప్రాంతం, దర్శి ఉప జిల్లా, కురిచేడు మండలం, కురిచేడు గ్రామ పంచాయతీ, కురిచేడు గ్రామం, సర్వే నెం. 165/1, డోర్ నెం. 9-40, అసిస్టెంట్ నెం. 1955, 82 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్డు, దక్షిణం: పాసం చిన్న బ్రహ్మా రెడ్డికి చెందిన ఎసిసి షీటెడ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు, పైన పేర్కొన్న సరిహద్దులలో 82 చదరపు గజాలు లేదా 68.5 చదరపు మీటర్లు మరియు 739.2 చదరపు అడుగుల ఆర్‌సిసి దాబా ఇల్లు | | |
| 31 | 1. శ్రీ పులగార వేలంగి రాజు ....రుణగ్రహీత, 2. శ్రీ పులగార సువార్త ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ పులగార దావీదు ...2వ సహ-దరఖాస్తుదారు, నివాసం: డి.నెం. 1-112, పిచికల పాలెం, ఎంపియుపి స్కూల్ దగ్గర, సావల్యాపురం మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522649. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000098. రూ. 7,60,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,52,230/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ జిల్లా, సావల్యపురం మండలం, పిచ్చికపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, పిచ్చికపాలెం గ్రామం, డి.సం. 240/2, డోర్ నం. 1-112, అసెస్మెంట్ నెం. 186, 164.45 చదరపు గజాల స్థలంలో సగం పూర్తైన ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు:- ఆర్‌సిసి 450 చ॥అ॥లు. తూర్పు: ఉన్నత పాఠశాల, దక్షిణం: పులగర రమేష్‌కు చెందిన స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: సైదుల వీరంజిప్‌కు చెందిన ఇల్లు. పైన పేర్కొన్న సరిహద్దులలో 164.45 చదరపు గజాల స్థలం సగం పూర్తైన ఆర్‌సిసి దాబా ఇల్లు. | | |
| 32 | 1. కుమారి విజయ్ లక్ష్మి కోనల ....రుణగ్రహీత, 2. శ్రీ తేజస్వరూప్ కోనల ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 5-222, ఎస్ కాలనీ, మలకపల్లె, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534340. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A000000874. రూ. 9,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 8,79,681/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ("బి" షెడ్యూల్ ఆస్తి డాక్యుమెంట్ నెం. 2619/2018) ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్, తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామ్ పంచాయతీ, మలకపల్లి ఆర్.ఎస్. నం. 293/10, 242 చదరపు గజాల స్థలం మరియు అందులోని ఆర్.సి.సి భవనం (ప్లింత్ ఏరియా 480 చదరపు అడుగులు), డోర్ నెం. 5-222 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు 41.0 అడుగులు, దక్షిణం: దాసబతుల భూషణం ఇల్లు 53.2 అడుగులు, పడమర: కోనాల సావిత్రమ్మ ఖాళీ స్థలం 41.0 అడుగులు, ఉత్తరం: కోనాల వెంకట రత్నం ఇల్లు 53.2 అడుగులు. విస్తీర్ణం: 242 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న ఆర్.సి.సి భవనం అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 33 | 1. కుమారి ఉమా దేవి కన్నెం ....రుణగ్రహీత, 2. శ్రీ ప్రశాంత్ కుమార్ కన్నెం ...సహ-రుణగ్రహీత, నివాసం: 4-4, గాదల, ఎస్‌సి పేట, కోరుకొండ, ఆంధ్రప్రదేశ్ - 533102. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/RJDR/A000000251. రూ. 10,10,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 9,89,786/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్, కోరుకొండ మండలం, గదల గ్రామ పంచాయతీ, గదల ఆర్.ఎస్. నం. 446, 167 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి భవనం (ప్లింత్ ఏరియా 588) తో పాటు డోర్ నం. 116-3-199 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కంచుమర్తి సోమరాజు ఇంటి స్థలం 36'-0', దక్షిణం: గుడెల్లి సూర్యారావు ఇంటి స్థలం - 30'-0', పడమర: రోడ్డు 32'-0', ఉత్తరం: రోడ్డు 48'0'. | | |
| 34 | 1. శ్రీమతి ఉమా దేవి మంచాల ....రుణగ్రహీత, 2. శ్రీ రాంబాబు రెడ్డి మంచాల ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-00, పాత కావూరివారిపాలెం, చీరాల, ఆంధ్రప్రదేశ్ - 523166. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000279. రూ. 6,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,86,759/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఉప జిల్లా, కావూరివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి, గవినివారిపాలెం గ్రామం, డి.నెం. 71/2, 121 చదరపు గజాల విస్తీర్ణంతో పాటు ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మంచాల పోలి రెడ్డి ఇల్లు, పడమర: మంచాల మల్లిఖార్జున రెడ్డి ఇల్లు, ఉత్తరం: మంచాల ప్రతాప్ రెడ్డి ఇల్లు. | | |
| 35 | 1. కుమారి పెదపూడి (రుణగ్రహీత) 2. శ్రీమతి దినేష్ పెదపూడి (సహ-రుణగ్రహీత), నివాసం: డి.నెం. 0-0, రోలుగుంట మం॥, బీన భూపాల పట్నం, విశాఖపట్నం, రూరల్, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531116. రుణ దరఖాస్తు నెం. AP/VKP/ANAK/A000000090. రూ. 7,60,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 7,42,525/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, ఎస్ఆర్ఓ నర్సీపట్నం రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, విశాఖపట్నం, రోలుగుంట మండలం, బెన్నభూపాలపట్నం గ్రా॥ వద్ద సర్వే నెం 127తో కవరు చేయబడి, డోర్ నెం. 2-23 సమీపాన 129 చ॥గ॥లు లేదా 107.84 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని 534 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎత్తుల గజ్జమ్మకు చెందిన ఖాళీ స్థలం, పడమర: కోట రామ కృష్ణ ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణం: యేలుసూరి భోగేసు ఆస్‌సిసి స్లాబ్ ఇల్లు. | | |
| 36 | 1. కుమారి బత్తిన రాజారత్నం ...రుణగ్రహీత, 2. శ్రీ బత్తిన శివరాం ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-116, ఎంపిపి స్కూల్ దగ్గర, అంబేద్కర్ నగర్, శంఖవరం గ్రా॥, శంకవరం, కాకినాడ జిల్లా, తుని, ఆంధ్రప్రదేశ్ - 533446. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/KKNDA/A000000095. రూ. 10,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 8,82,320/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, శంకవరం మండలం, ట్యూన్ ఎస్ఆర్ఓ,శంకవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 127లో 120 చదరపు గజాలు లేదా 100.8 చదరపు మీటర్ల స్థలంతో పాటు ఇంటి డి.నెం. 1-69 యావదాస్తి. సరిహద్దులు: స్థలం కొరకు కొలతలు: 1. తూర్పు నుండి పడమర: 25.06 అడుగులు: శివకోటి మాణిక్యాలుకు చెందిన ఇల్లు. 2. ఉత్తరం నుండి దక్షిణం: 42 అడుగుల సిసి రోడ్ విస్తీర్ణం: 120 చదరపు గజాలు లేదా 100.8 చదరపు మీటర్ల ఇంటితో పాటు స్థలం. సరిహద్దులు: తూర్పు: 25.06 అడుగులు: శివకోటి మాణిక్యాలుకు చెందిన ఇల్లు, పడమర: 25.06 అడుగులు: సిసి రోడ్, ఉత్తరం: 42 అడుగులు: సిసి రోడ్, దక్షిణం: 42 అడుగులు: బత్తిన కృష్ణకు చెందిన ఇల్లు. విస్తీర్ణం: 148.67 చదరపు మీటర్ల స్థలం విస్తీర్ణం. | | |
| 37 | 1. కుమారి అనురాధ బోడపాటి ...రుణగ్రహీత, 2. శ్రీ హేమంత్ సాయి బోడపాటి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 8-23-2, 33 వార్డు, బాలాజీ రావ్‌పేట, గిరి రోడ్ చివర, మున్సిపాలిటీ స్కూల్ దగ్గర, అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A000000668. రూ. 5,50,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,24,904/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరుజిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ తెనాలి వెస్ట్, అంగలకూడూరు గ్రామం, అంగలకూడూరు గ్రామ పంచాయతీ ఏరియా, 73 చ॥గ॥లు లేదా 61.63 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణము గల భూమి మరియు ఆర్‌సిసి భవనము డి.నెం. 294/1, డోర్ నెం. 3-116, అసెస్మెంట్ నం. 413 అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తికి ఆనుకొని ఉన్న కాంపౌండ్ వాల్ స్థలం పులిగడ్డ కామేశ్వరికి చెందినది - 22 లింకులు, దక్షిణం: పులిగడ్డ వెంకయ్యకు చెందిన స్థలం - 66 లింకులు, పడమర: పంచాయతీ రోడ్డు -22 లింకులు, ఉత్తరం: రావిపూడి హనుమంత్ ప్రసాద్‌కు చెందిన స్థలం - 66 లింకులు. | | |
| 38 | 1. శ్రీ ఏమెలమ్మ పొత్తూరి ...రుణగ్రహీత, 2. శ్రీ జాన్ వేసి పొత్తూరి ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ సాల్మాన్ పొతూరి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 14-20-32, వడరేవు, చీరాల ఆంధ్రప్రదేశ్ - 523157. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000202. రూ. 6,20,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 6,07,711/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా - బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా-చీరాల (ఎస్ఆర్ఓ) చీరాల మండలం, వాడరేవు పంచాయితీ -ఏపురుపాలెం గ్రామం, సర్వే నెం. 715/1ఎ1 లో 73.5 చదరపు గజాల స్థలం మరియు 383 చదరపు అడుగుల ఆర్‌సిసి మరియు 30 చదరపు అడుగుల ఎ.సి.సి., అసెస్మెంట్ నెం 1831 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: నల్లబాయి మరియు జ్యోతి ల యొక్క ఆస్తులు, పడమర: సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: ఇతరుల ఆస్తి. | | |
| 39 | 1. శ్రీ శ్యామ్ కుమార్ ఆది ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఆది దుర్గాభవాని ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 000, బుచ్చయ్యపేట మం॥, పి. కొనెంపూడి, కొండుపాలెం, అగ్రహారం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ - 531026. రుణ దరఖాస్తు నెం. AP/VKP/NRPT/A000000060. రూ. 6,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,11,917/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లాలోని ఎస్ఆర్ఓ చోడవరం, బుచ్చయ్యపేట మండలం, కొండెపూడి గ్రామము & గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం 27-3తో కవరుచేయబడి 295 చ॥గ॥లు లేదా 247.800 చ॥మీ॥ల ఆస్తి విస్తీర్ణములోని ఖాతా నెం. 187, ఎలక్ట్రిసిటీ ఎస్‌సి నెం. 000003, 412 చ॥అ॥ల బిల్టప్ ప్లింత్ ఏరియా మరియు ఆర్‌సిసి స్లాబ్ ఇంటి ప్రస్తుత అసెస్మెంట్ నెం. 135, అసెస్మెంట్ నెం. 130, డోర్ నెం 1-130 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: కార్యనిర్వాహకుల ఖాళీ స్థలం, తూర్పు: గెడ్డ, పడమర: ఆది నూకరాజు కు చెందిన ఖాళీ స్థలం. | | |
| 40 | 1. శ్రీ సతీష్ సాయి రామ్ పెరుమాళ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పెరుమాళ్ల బాలామణి ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: 23-19-25, 2వ వీధి, లలితా నగర్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533101. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/RJDR/A000000395. రూ. 12,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 12,31,326/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రార్, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయతీ, వేమగిరి, ఆర్.ఎస్. ఎంట. 262/81, మొత్తం 122-66 చదరపు గజాల స్థలంలో (5 అడుగుల జాయింట్ వే కోసం ఎడమవైపు) మిగిలిన 103-11 చదరపు గజాల స్థలం మరియు ఆర్.సి.సి. టెర్రస్ ఇంటి డోర్ నంబర్ 9-145 (అసెస్మెంట్ నంబర్ 1923) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తూర్పు వైపు 5 అడుగుల ఉమ్మడి ప్యాసేజ్ దారి తర్వాత కోట మధు కుమార్ ఇల్లు - 32-0", దక్షిణం: కాండ్రకోట రమణ ఆస్తి 29'-0", పడమర: బొట్ట రాజ్‌కుమార్ టైడ్ ఇల్లు - 32'0", ఉత్తరం: పంచాయతీ రోడ్ - 29'0". విస్తీర్ణం 103-11 చదరపు గజాల స్థలం మరియు ఆర్.సి.సి. టెర్రస్ హౌస్ అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 41 | 1. శ్రీ రామలింగేశ్వర పిటాని ...రుణగ్రహీత, 2. శ్రీ పిటాని చంద్రావతి ... సహ-రుణగ్రహీత, 3. శ్రీ పిటాని సహదేవుడు ...సహ-రుణగ్రహీత, 4. శ్రీ పిటాని వెంకట సునీల్ ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 7-123/1, పొన్నమండ, కొడాలి వారి గ్రూప్, రాజోలు, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533248. రుణ దరఖాస్తు నెం. AP/RAJ/THRD/A00000495. రూ. 10,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 9,47,151/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ రాజోలు పరిధిలో, తూర్పు గోదావరి జిల్లా, రాజోల్ మండలం, పొన్నమండ గ్రామ పంచాయతీ వద్ద గ్రామకంతం సర్వే నెం. 321/1లో 146 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము డోర్ నెం. 7-08, అసెస్మెంట్ నెం. 1234 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జాయింట్ వే, దక్షిణం: వి. అనంత లక్ష్మికి చెందిన స్థలం, పడమర: కె. లక్ష్మి కుమార్ కు చెందిన స్థలం, ఉత్తరం: మెయిన్ రోడ్. | | |
| 42 | 1. శ్రీ ప్రేమ్ కుమార్ వెజెండ్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాజ కుమారి వెజెండ్ల ... సహ-రుణగ్రహీత, 3. శ్రీ పరమ జ్యోతి వెజెండ్ల ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 5-1-27, ఇతనగర్, జయప్రకాష్ నగర్, వార్డు నెం. 24, ఇతనగర్, వివిఎస్ఆర్ దగ్గర, ఎన్‌వీఆర్ కాలేజ్, తెనాలి, తెనాలి మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522201. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000181. రూ. 18,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 16,45,319/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి ఉప జిల్లా, తెనాలి మున్సిపల్, వార్డ్ నెం. 11, బ్లాక్ నెం. 1, టిఎస్ నెం. 14/1, డోర్ నెం. 5-1-27, అసెస్మెంట్ నెం. 1028031345, 242 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలోని ఆర్‌సిసి దాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వేజెండ్ల పాపయ్య, మట్లూరు దమయంతమ్మకు చెందిన ఆస్తి-30'8', దక్షిణం: శిఖా సంపెంగరావుకు చెందిన భూమి-71', పడమర: వేజెండ్ల ఎలిజబెత్ ఆస్తికి అనుకుని ఉన్న 15 అడుగుల మార్గం-30'8' ఉత్తరం: వేజెండ్ల శ్రీనివాసరావుకు చెందిన భూమి-71'. పైన పేర్కొన్న సరిహద్దులలో 242 చదరపు గజాల విస్తీర్ణం లేదా ఆర్‌సిసి దాబా ఇల్లు 202.03 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. | | |
| 43 | 1. ప్రదీప్ యంపొంగు ...రుణగ్రహీత, 2. శ్రీమతి రజిత యంపొంగు ... సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-175, బస్టాండ్ వెనుక వైపు, తదువో (గ్రా॥), అచ్చంపేట (మం॥), సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ - 522409. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000214. రూ. 10,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 8,62,642/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూర్ ఉప జిల్లా, అచ్చంపేట మండలం, తాడువాయి గ్రామ పంచాయతీ ప్రాంతం, తాడువాయి గ్రామం డి. నెం. 53, డోర్ నెం. 1-197, అసెస్మెంట్ నెం. 197, 260 చదరపు గజాల స్థలంలోని ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు-34'9", దక్షిణం: మంద క్రిస్తు రాజుకు చెందిన ఇల్లు -67', పడమర: మంద ఫ్రాన్సిస్‌కు చెందిన ఇల్లు -34'9', ఉత్తరం: పాతూరి జయ రాజుకు చెందిన ఇల్లు -67'. పైన పేర్కొన్న సరిహద్దులలో 260 చదరపు గజాల లేదా 218.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి దాబా ఇల్లు, ఆర్‌సిసి 900 చదరపు అడుగులు. | | |
| 44 | 1. శ్రీ పెదపూడి రమణ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొరుబిల్లి తనూజ ... సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-466, కొంకసింగి, కె డి పేట, రూరల్, గోలుకొండ, ఆంధ్రప్రదేశ్ - 531084, రుణ దరఖాస్తు నెం. AP/VKP/ANAK/A000000223. రూ. 8,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 8,20,377/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా లోని ఎస్ఆర్ఓ నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా, గోలుకొండ మండలం, కొంకసింగి రెవెన్యూ గ్రా॥ మరియు పంచాయతీ వద్ద సర్వే నెం. 21తో కవరుచేయబడి 195.277 చ॥గ॥లు లేదా 163.251 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి స్లాబ్ ఇంటి (690 చ॥అ॥లు) డోర్ నెం. 1-225, అసెస్మెంట్ నెం. 60, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం. 00132 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఏజెన్సీ లక్ష్మీపురం కాంతారం గ్రామం నుండి తరు రోడ్డు, దక్షిణం: ముచ్చకర్ల లక్ష్మణ కు చెందిన ఇల్లు, పడమర: పెదపూడి అప్పలకొండ కు చెందిన ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సిసి రోడ్డు. సెటిల్‌మెంట్ డీడ్ నెం. 8184/2024, తేది: 19-06-2024. రిలింక్విష్‌మెంట్ డీడ్ నెం. 10380/2024, తేది: 25-09-2024 ఎస్ఆర్ఓ నర్సీపట్నం. | | |
| 45 | 1. శ్రీ నున్న సాంబశివ రావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ లక్ష్మి నున్న ... సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-120-1, ఇనపూరు, పామిడిముక్కల, అర్జున్, ఆంధ్రప్రదేశ్ - 521247. రుణ దరఖాస్తు నెం. AP/VWD/BENZ/A00000962. రూ. 6,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 13,57,191/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, ఉయ్యూరు ఎస్ఆర్ఓ, పామిడిముక్కల మం॥, ఇనపూరు గ్రామ పంచాయతీ, ఇనపూరు గ్రా॥లోని ఆర్ఎస్ నెం. 15/2 వద్ద 96.8 చ॥గ॥ల విస్తీర్ణములోని డోర్ నెం. 2-243 (ఇంటి పన్ను రశీదు ప్రకారం) అసెస్మెంట్ నెం. 243 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దూదల శ్రీనివాస రావ్ కు చెందిన ఆస్తి, దక్షిణం: దూదల పట్టాభి రామయ్యకు చెందిన ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: నున్న సాంబశివ రావ్ 2వ ఐటంకు చెందిన ఆస్తి. | | |
| 46 | 1. శ్రీ నాగేంద్ర మెలిపాక ...రుణగ్రహీత, 2. శ్రీమతి గంగాయమ్మ మెలిపాక ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-25, ఎస్.నెం. 137-1, చింతలూరు గ్రా॥, మడుగుల మం॥, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531028. రుణ దరఖాస్తు నెం. AP/VKP/CDVR/A000000073. రూ. 5,50,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 5,27,246/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనకాపల్లి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లాలోని ఎస్ఆర్ఓ మడుగుల, మడుగుల మండలం, చింతలూరు గ్రామము మరియు గ్రామ పంచాయతీ వద్ద గ్రామకంతం సర్వే నెం. 137/1తో కవర్‌చేయబడి డోర్ నెం. 2-225 సమీపాన ఉన్న 61.50 చ॥గ॥లు లేదా 51.66 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని 553.5 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా గల ఆర్‌సిసి నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎల్లపు కొండబాబు ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, పడమర: మట్ట అప్పారావ్ ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణం: మేలిపాక మహాలక్ష్మి ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. | | |
| 47 | 1. శ్రీమతి మరియమ్మ తాళ్ళూరి ...రుణగ్రహీత, 2. శ్రీ ప్రభు దాసు తాళ్ళూరి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-95, అంబేద్కర్ కాలనీ, మార్టూరు, తెలుగు బాప్టిస్టు చర్చి, మెయిన్ రోడ్ దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 523301. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000018. రూ. 10,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 9,82,016/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూర్ సబ్ జిల్లా, మార్టూర్ మండలం, మార్టూర్ గ్రామం, మార్టూర్ గ్రామ పంచాయతీ ఏరియా, డోర్ నెం. 1-95 సమీపాన సర్వే నెం. 557-2లో 123 చ॥గ॥లు లేదా 102.28 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌తో సహా భూమి మరియు ఆర్‌సిసి భవనము ఆస్తి డోర్ నెం. 1-180, అసెస్మెంట్ నెం 180 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పల్లెపోగు రాజు కు చెందిన ఇల్లు, దక్షిణం: గామెపూడి మార్కు కు చెందిన ఇల్లు, పడమర: ఇమాని వెంకట సుబ్బయ్యకు చెందిన ఇల్లు, ఉత్తరం: బజారు (రోడ్డు) | | |
| 48 | 1. శ్రీమతి హైమావతి పంద్రబోయిన ...రుణగ్రహీత, 2. శ్రీ నాగరాజు పంద్రబోయిన ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 4-9-11, పటేల్ నగర్, వార్డు నెం. 9, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522101. రుణ దరఖాస్తు నెం. AP/GNT/CHRL/A000000061. రూ. 9,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 8,50,842/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, బాపట్ల మున్సిపాలిటీ, తూర్పు బాపట్ల గ్రామము, పటేల్ నగర్, 1వ లేన్, అసెస్మెంట్ నెం. 1019025444, ఆస్తి డోర్ నెం. 4-9-11/3, డోర్ నెం. 4-9-11 సమీపాన, డి.నెం. 972/5 వద్ద 48.4 చ॥గ॥లు లేదా 40.65 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణము గల భూమి మరియు ఆర్‌సిసి భవనముతో పాటు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తోట నాయక్ మారి కి చెందిన ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: సాధు నాగేశ్వర రావ్‌కు చెందిన ఇల్లు, ఉత్తరం: కేసాని నాగేంద్రమ్మ భర్త సత్యనారాయణకు చెందిన ఇల్లు. | | |
| 49 | 1. శ్రీ దుండేశ్వర్ బెల్లంకొండ ...రుణగ్రహీత, 2. శ్రీమతి సరిత చిలంకూరి ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-385, విద్యానగర్, ప్రకాష్ నగర్, సరసరావుపేట, 60 అడుగుల రోడ్డు దగ్గర, వైఎస్ఆర్ విగ్రహం, ఆంధ్రప్రదేశ్ - 522601. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000227. రూ. 45,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 45,67,735/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్ ఎ: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట జిల్లా, నరసరావుపేట మున్సిపల్ ప్రాంతం, ఎస్ఎస్ఎన్ కాలేజ్ గ్రౌండ్ వెనుక వైపు, నరసరావుపేట, మున్సిపల్ పాత వార్డు నం. 4, కొత్త వార్డు నం. 11, టిఎస్ నెం. 755/1ఎ, బ్లాక్ నం. 1/10, డోర్ నం. 11-16-22/96, అసిస్టెంట్ నం. 1024006693, 223.04 చదరపు గజాలు లేదా 186.46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "శ్రీ పాదా ఏరియన్" గ్రూప్ ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎవిఎస్ గుప్తా మరియు పఠాన్ వల్లి ఖాన్‌లకు చెందిన ఇల్లు - 75'9", దక్షిణం: మున్సిపల్ బజార్ - 26'6", పడమర: దాసరి వేళాంగినికి చెందిన ఆస్తి - 75'9", ఉత్తరం: ఎస్ఎస్ఎన్ కోల్లెజ్ కు చెందిన ఆస్తి - 26'6". పైన పేర్కొన్న సరిహద్దుల లోపల "శ్రీ పాదా అరీనా" అపార్ట్‌మెంట్‌లోని 44.608 చదరపు గజాల అవిభాజ్య వాటా విస్తీర్ణంలో 223.04 చదరపు గజాలు లేదా 186.46 చదరపు మీటర్ల స్థలం ఉంది. | | |
| 50 | 1. శ్రీ బవిరెడ్డి వెంకట దివాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బవిరెడ్డి ఉమావతి ...సహ-రుణగ్రహీత, నివాసం: 401, ఇందు రెసిడెన్సీ, ఎస్‌పి బంగళా దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535003. రుణ దరఖాస్తు నెం. AP/VKP/VJNR/A000000380. రూ. 6,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 4,12,177/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: విజయనగరం, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా విజయనగరంలోని మొదటి బిట్టు, విజయనగరం, ఎంప్లాయిమెంట్ ఆఫీస్ రోడ్డు, డి.నెం. 8-18-18 లేన్ వద్ద సర్వే నెంలు. 72/3పి, 72/4పి, 77/5పి, 77/6లలోని ప్లాట్ నెం. 5తో కవర్‌చేయబడి మొత్తం 415 చ॥గ॥లు 346.94 చ॥మీ॥ల విస్తీర్ణములో 27 చ॥గ॥లు, 22.68 చ॥మీ॥ల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా గల 875 చ॥అ॥ల విస్తీర్ణము గల "ఇందూస్ రెసిడెన్సీ"లోని 3వ అంతస్తులోని నివాస నివాస యూనిట్ నెం. 401 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: డాక్టర్ ప్రభాకర్ రావుకు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: నవయుగ స్పన్ పైప్స్ కంపెనీ కి చెందిన ఖాళీ స్థలం, పడమర: ప్లాట్ నెం. 6, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, షెడ్యూల్-బి: షెడ్యూల్ ఎ లోని ఇందు నివాసం యొక్క మూడవ అంతస్తులో 875 చదరపు అడుగుల స్థలం నివాస యూనిట్ నెం. 401 యావదాస్తి. సరిహద్దులు, తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కామన్ కారిడార్, పడమర: 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 402, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 51 | 1. శ్రీ బాలా నాయక్ జరపాల ...రుణగ్రహీత, 2. శ్రీమతి హనిమి బాయి జరపాల ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-858, సుగాలి కాలనీ, లైబ్రరీ దగ్గర, 34 వార్డు దగ్గర, సచివాలయం, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. రుణ దరఖాస్తు నెం. AP/GNT/GNTR/A000000156. రూ. 10,00,000/-. | 04-08-2025 | 11/08/2025 08/08/2025 నాటికి రూ. 9,45,297/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ ప్రాంతం, బ్లాక్ నెం. 2, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం. 162/2, డోర్ నెం. 2-858/1, అసెస్మెంట్ నెం. 1020021028, 72.6 చదరపు గజాల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ బజార్ - 13'9", దక్షిణం: టంగుటూరి రాముకి చెందిన ఆస్తి - 47', పడమర: దేశవతు హనుమ నాయక్‌కు చెందిన ఆస్తి - 13'9', ఉత్తరం: జరపాల సాయి నాయక్‌కు చెందిన ఇల్లు - 47'. పైన పేర్కొన్న సరిహద్దులలో 72.6 చదరపు గజాల లేదా 60.69 చదరపు మీటర్ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 11.09.2025,
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,

సం/- అధీకృత అధికారి,
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## టిటిడి ఈవోగా సింఘాల్ బాధ్యతలు

**తిరుమల, సెప్టెంబర్10(నినాదం):** టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఈవోగా ప్రమాణం చేశారు. రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



## నేపాల్‌లో చిక్కుకున్న వారి కోసం మంత్రి లోకేశ్ ఆరా

**అమరావతి, సెప్టెంబర్10(నినాదం):** మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దయ్యింది. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రులను సురక్షితంగా ఏపీకి తీసుకు రావడంపై దృష్టి సారించడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ కూడా ఈ సభ కోసం అనంతపురం వెళ్లాల్సి ఉంది. కానీ నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీవాసులను రాష్ట్రానికి తీసుకురావడంపై నారా లోకేశ్ దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని అమరావతి సచివాలయంలోని రియల్ -టైమ్ గవర్నెన్స్ సెంటర్‌కు ఆయన వెళ్లారు. అందులో ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వార్ రూమ్‌లో సంబంధిత ఆర్టీజీఎస్ అధికారులతో కలిసి నారా లోకేశ్ సమన్వయం చేస్తున్నారు.





# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

సంపాదకీయం

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల

తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

# జోహార్ కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ



## వర్ధిల్లాలి తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం
## తెలంగాణ సాయుధపోరాట నిప్పురవ్వ..
## చాకలి ఐలమ్మ పై ఓ కథనం..

పాలేరు, సెప్టెంబర్10 (నినాదం):

నైజాం తొత్తు,మధ్య యుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి,నరరూప రాక్షసుడైన విసునూరు దేశ్‌ముఖ్‌ను ఎదిరించిన మట్టి మనిషి చాకలి ఐలమ్మ. నీ కాళ్ళు మొక్కుత దొరా! నీ బాంచెన్ దొరా!'అన్న తెలంగాణ రైతు కూలీ బిడ్డలు,ఆ దొరలకు వ్యతిరేకంగా గుతపలు,వడిసెల,తుపాకులతో తిరగబడ్డారు.ఐలమ్మ ఆ మహత్తర తిరుగుబాటుకు స్ఫూర్తి, సంకేతం.ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టింది.పోరాడింది.పంటను,భూమిని దక్కించుకుంది.దొరలనెదిరిస్తే కష్టాలు తప్పవని,ప్రాణాలు తీస్తారని ఆమెకు తెలుసు.అయినా,లొంగి బతకడం కన్నా,పోరాడి మరణించటమే మేలనుకుంది. పరమ దుర్మార్గుడు రామచంద్రారెడ్డి.40 వేల ఎకరాల ఆసామి,60 గ్రామాలకు అధిపతి. నైజాంకు నమ్మినబంటు. ఇతని కొడుకు బాబుదొర (జగన్‌మోహన్ రెడ్డి) దుర్మార్గాలకు,ఆగడాలకు పెట్టింది పేరు.చాకలి, మంగలి,చేతివృత్తుల వారు,రైతులు,కూలీలు వీరి పీడనలో పీల్చి పిప్పి చేయబడ్డారు.ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు.నైజాం రాజు,రజాకార్ల నాయకుడు ఖాశీం రిజ్వీ, భూస్వాముల,దేశ్‌ముఖ్‌ల అధికారాలకు, దుర్మార్గాలకు,అత్యాచారాలకు అంతేలేదు.ప్రజల నుంచి కొల్లగొట్టిన సంపదతో భోగలాలస జీవితాలు గడిపేవారు.ఈ పూర్వ రంగంలో పీడించబడిన ఆ మట్టి మనుషుల జీవితాలకు ఆనాడు సంఘం (ఆంధ్ర మహాసభ) ఎర్రజెండా ఆశాకిరణంగా ముందుకొచ్చింది. ఐలమ్మకు స్వంత భూమి లేదు.మల్లంపల్లి భూస్వామి కొండల్‌రావు దగ్గర నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుంది.కుల వృత్తిమీద వచ్చే మాన్యం గింజలతో పాటు,కౌలు వ్యవసాయం మీద వచ్చే ఆదాయం ఐలమ్మ కుటుంబానికి ఆసరాగా ఉండేది.సంఘం నాయకులు చెప్పే విషయాలన్నీ ఐలమ్మ జాగ్రత్తగా వినేది.గ్రామంలో జరుగుతున్న విషయాలన్నీ అర్థం చేసుకునేది. పాలకుర్తిలో సంఘం కార్యక్రమాలకు ఐలమ్మ ఇల్లే కేంద్రమైంది.భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభకు ఐలమ్మ తన కుటుంబ సభ్యులతో పాటు వెళ్లి పాల్గొన్నది.మహాసభ ఐలమ్మలో చైతన్యాన్ని రగిలించింది.ఇంత కాలం తమకు ఎదురు లేకుండా విర్రవీగుతున్న దేశ్‌ముఖ్,భూస్వామ్య దోపిడీగాళ్ళకు సంఘం పేరుతో పేదలు సంఘటితం కావడం, ఎదురు తిరగటం వారిలో కలవరం లేపాయి.సంఘాన్ని,విచ్ఛిన్నం చేయాలని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి తన ప్రయత్నాలు ప్రారంభించాడు.తన కింద వందమందికి పైగా ప్రయివేటు సైన్యాన్ని,గూండాలను పోగేసుకున్నాడు.యీ గూండాల దాడులను ప్రతిఘటించడం కోసం గ్రామాలలో పేదలు ఆంధ్ర మహాసభ శాఖలు ఏర్పాటు చేసుకోవడం ప్రారంభించారు.

పోలీస్ పటేల్ దాడి

పాలకుర్తిలో వీరపనేని శేషగిరిరావు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డికి నమ్మినబంటు.ఈయన పోలీస్ పటేల్. ఎప్పటికప్పుడు పాలకుర్తి విషయాలన్నీ దేశ్‌ముఖ్‌కు చేరవేస్తూ,సంఘం బలపడకుండా ప్రయత్నాలు ప్రారంభించాడు.దేశ్‌ముఖ్ తన పొలంలో ఐలమ్మ కుటుంబం అంతా వచ్చి పని చేయాలని మనుషులను పంపించాడు.ఐలమ్మ వ్యతిరేకించింది.ఐలమ్మ తన మాట వినడం లేదని, కమ్యూనిస్టులకు,సంఘం కార్యకర్తలకు తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తున్నదని,సంఘాన్ని నామ రూపాలు లేకుండా చేయమని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ఆజ్ఞాపించాడు.ఐలమ్మ ఇంటిపైకి శేషగిరిరావు తన గూండాలను పంపించాడు. ఐలమ్మ ప్రతిఘటించింది. గూండాలు ఇంటిని లూటీచేసి భీభత్సం సృష్టించారు.సజ్జలు, జొన్నలు,యింట్లో సామాగ్రి అంతా ఎత్తుకెళ్ళారు. నిరుపేద అయిన ఐలమ్మ లొంగిపోలేదు.సంఘం అండతో మరింత పట్టుదల, కసితో దొరకు ఎదురు నిలబడింది.



పోలీసుల చిత్రహింసలు

పాలకుర్తిలో శివరాత్రి ఘనంగా జరుగుతుంది. ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సవాలకు వస్తుంటారు.ఉత్సవాలలో సభ జరపాలని సంఘం నాయకులు నిర్ణయించారు.ఎట్టి పరిస్థితులలోనూ సభ జరగనీయవద్దని, అడ్డుకోవాలని,వచ్చిన నాయకులపై దాడి చేయాలని,అవసరమైతే హత్య చేయాలని దేశ్‌ముఖ్ తన గూండాలను పాలకుర్తికి పంపించాడు.ఐలమ్మ ఇంటి ముందు సభ జరుగుతున్నది.దేశ్‌ముఖ్ గూండాలు గొంగళ్ళు కప్పుకొని వాటి మాటున గొడ్డళ్ళు,కత్తులు పట్టుకొని సభకు వచ్చారు.యీ ప్రమాదాన్ని పసిగట్టిన ఐలమ్మ భర్త నర్సయ్య, కొడుకులు సోమయ్య, లచ్చయ్యలు వెళ్ళి గూండాలను అడ్డుకున్నారు.జనం గూండాలను తరిమికొట్టారు.గూండాలలో ఒకతనికి దెబ్బలు బాగా తగిలాయి.రెచ్చిపోయిన దేశ్‌ముఖ్ పోలీసులతో ఐలమ్మ భర్త, ఇద్దరు కొడుకులతో పాటు,గ్రామంలోని సంఘం కార్యకర్తలందరి పైన హత్యాయత్నం కేసులు బనాయించాడు.పోలీసుల చిత్రహింసలకు,కొట్టిన దెబ్బలకు ఐలమ్మ భర్త నర్సయ్య చెయ్యి పడిపోయింది.ఇద్దరు కొడుకులు పోలీసుల దెబ్బలకు,తల్లడిల్లిపోయారు.దీర్ఘకాలం ఐలమ్మ కుటుంబం అంతా కోర్టుల చుట్టూ తిరిగింది.భూమి కోసం,దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి దృష్టి మొత్తం ఐలమ్మ కుటుంబంపై పడింది. పోలీసుల చిత్రహింసలకు,కేసులకు కూడా ఐలమ్మ లొంగకపోవడంతో మరింత రెచ్చిపోయాడు.ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని కాజేయాలని రామచంద్రారెడ్డి ప్లాన్ వేశాడు.గత ఇరవై ఏండ్లుగా ఐలమ్మ సాగుచేస్తున్న మల్లంపల్లి భూస్వామి కొండల్‌రావు భూమిని తనకు కౌలుకు యిచ్చినట్లు కొండల్‌రావుతో కాగితం,వ్రాయించుకున్నాడు.యీ దెబ్బతో ఐలమ్మ తన చేతుల్లోకి వస్తుందని దేశ్‌ముఖ్ భావించాడు.అప్పటికే భూమిలో ఐలమ్మ సాగు చేసుకున్న పంట వుంది.ఆ పంటను కాజేయాలని కుట్ర చేసాడు.ఐలమ్మ బెదరలేదు.రెవెన్యూ,పోలీసు అధికారులందర్నీ కలిసింది.తన గోడునంతా చెప్పుకున్నది.అరవై ఊళ్ళ ఆసామి,నైజాం నమ్మిన బంటు రామచంద్రారెడ్డి కావడంతో,ఏ ఒక్క అధికారీ ఐలమ్మ పక్షాన నిలబడలేదు.పంటను కోసుకొని రావాలని దేశ్‌ముఖ్ తన గూండాలను ఐలమ్మ పొలం పైకి పంపించాడు. పండిన ధాన్యాన్ని దేశ్‌ముఖ్ అపహరించకుండా ఐలమ్మ ఇంటికి చేర్చాలని సంఘం ఆదేశించింది.భీమిరెడ్డి నర్సింహారెడ్డి,కట్కూరి రామచంద్రారెడ్డి,చకిలం యాదగిరిరావు,ధర్మ భిక్షం తదితర కార్యకర్తలు పాలకుర్తికి చేరుకొని, ఐలమ్మ పొలంలోకి దిగారు. ఐలమ్మ సంఘం నాయకులతో కలిసి దేశ్‌ముఖ్ గూండాలను ఎదుర్కొన్నది.నాలుగు వందల మంది దేశ్‌ముఖ్ గూండాలను సంఘం కార్యకర్తలు తరిమికొట్టారు.బిత్తరపోయిన గూండాలు పారిపోయారు.ఈ భూమి నాది.పండించిన పంట నాది.తీసుకెళ్లడానికి దొరెవ్వడు?నా ప్రాణం పోయాకే యీ పంట,భూమి దక్కించుకోండి అంటూ ఐలమ్మ మాటలను తూటాలుగా పేల్చింది.సంఘం నాయకులు పండించిన ధాన్యాన్ని,మోపులు కట్టి,కొట్టి ఐలమ్మ ఇంటికి చేర్చారు.రామచంద్రారెడ్డి ఆగ్రహంతో ఊగిపోయాడు.జరిగిన పరిణామాలను జీర్ణించుకోలేకపోయాడు.పోలీసులను పురమాయించాడు.ధాన్యాన్ని నా ఇంటికి తేండి.సంఘం నాయకులను చావగొట్టండి అని హుకుం జారీచేశాడు.తన పొలంపై దాడిచేసి కమ్యూనిస్టులు ధాన్యాన్ని దొంగతనంగా తీసుకెళ్ళారని పోలీసులతో కుమ్మక్కై కేసు బనాయించాడు.సంఘం నాయకులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి తదితరులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు.మూత్రం తాగించారు.తలల్ని వంట పొయ్యిలో పెట్టారు.ఆసనాల్లో కారం చల్లారు.యీ చిత్రహింసల్ని, తప్పుడు కేసుల్ని ఆంధ్ర మహాసభ తీవ్రంగా ఖండించింది.

ఐలమ్మ భూ పోరాటం మొత్తం తెలంగాణ నైజాం సంస్థానంలోభూ,పోరాటాలకు ఊపునిచ్చింది.పోరాటాలు విస్తృతమయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న నాయకులకు అన్నం పెట్టేందుకు ఐలమ్మ పడరాని పాట్లు పడ్డది.గంపల్లో తీసుకెళితే పోలీసులు పట్టుకుంటారని చాకలి బట్టల మూటల్లో అన్నం తీసుకెళ్ళి కమ్యూనిస్టు దళాలకు పెట్టింది.సాహసం,ధైర్యం ఐలమ్మ ఊపిరి.ఐలమ్మ భూ వివాదంలో ఓటమి పాలైన దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి పాలకుర్తిపై అనేకసార్లు దాడులు,జరిపించాడు.బాబు దొర పోలీసులతో ఐలమ్మ ఇంటికొచ్చి కమ్యూనిస్టులకు ఎందుకు సాయం చేస్తున్నావు,అని ప్రశ్నించాడు.ఐలమ్మ బెదరలేదు.రోకలి బండను అందుకున్నది.బాబు దొర తోక ముడిచాడు.

రజాకార్ల దాడులు

సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నయీ కాలంలోనే ఐలమ్మ ఇంటి మీద రజాకార్లు,దేశ్‌ముఖ్ గూండాలు దాడి చేశారు.ఇంటికి నిప్పు పెట్టారు. గాబులు,కుండలు,కాగులు పగులగొట్టారు.ధాన్యాన్ని దోచుకున్నారు.ఐలమ్మ కుటుంబ సభ్యులపై దాడి చేశారు.ఐలమ్మ బిడ్డ సోమనర్సమ్మ దుర్మార్గులకు దొరికింది.రజాకార్లు సోమ నర్సమ్మను ఆగం చేశారు.ఈ పోరాటంలో ఐలమ్మ కుటుంబం చెల్లాచెదురైంది.అష్ట కష్టాలు పడ్డది.అయినా ఐలమ్మ ధైర్యంగానే,నిలబడ్డది.ఐలమ్మ ఇంటిపై రజాకార్ల దాడి అనంతరం పాలకుర్తి ప్రజలు ఆగ్రహంతో పోలీస్ పటేల్ శేషగిరిరావు ఇంటిపై దాడి చేసి కూల్చివేశారు. భూస్వామి వీరారెడ్డి ఇంటిని ధ్వంసం చేశారు.ఆంధ్ర మహాసభ ఈ ఘటనల్లో కీలకపాత్ర వహించింది.ప్రజలు నూతనోత్తేజంతో విసునూరు,కడవెండి గడీలపై దాడి చేశారు.కడవెండిలో ప్రజలపై విస్నూరు దొర గూండాలు,నైజాం రజాకార్లు జరిపిన కాల్పుల్లో 1946 జూలై 4న దొడ్డి కొమరయ్య ప్రాణాలు కోల్పోయి అమరుడైనాడు.

ఐలమ్మ భూమి కోసం,నమ్మిన ఆశయం కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడింది.ఎన్ని కష్టాలు వచ్చినా చలించలేదు.ఎర్ర జెండాను ఎత్తుకున్నది.1985 సెప్టెంబర్ 10న పాలకుర్తిలో తన మనుమరాలి ఇంట్లో మరణించింది.

### నేపాల్‌లో చిక్కుకున్న
# భారత పర్యాటకులు

పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు

ఖాట్మండ్ : నేపాల్‌లో జెన్–జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు– ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడిరచారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు–చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

## రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
## సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

ఖాట్మండ్, నినాదం:

హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్–జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడిరచారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు– మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### కనిపించకుండా పోయిన మాజీ ప్రధాని ఓలి

జెన్–జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడిరచింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడిరచలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని రaలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడిరచింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు– సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

(ఆధ్యాత్మిక చింతన )



# జీవితం క్షణ భంగురం !

మానవ జన్మ ఎక్కువ కాలం ఉండదు. ఈజీవితం బుద్బుదప్రాయం. ఉన్న కొద్ది కాలంలో మంచి అనిపించుకునేలా జీవించాలి. ఇలాంటి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఆదర్శంగా జీవితం గడపాలి. ఉన్న కాలాన్ని సక్రమంగా వాడుకోవాలి. 'దుర్లభో మానుషో దేహః' శరీరం లభించడమే చాలా కష్టం, 'దేహినాం క్షణ భంగురః' లభించినది ఒక క్షణమంత కూడా ఉండదు. ఇది మెరుపు కంటే కూడా ప్రమాదకరమైనది. మెరుపు ఎట్లా ఐతే పోయేదో, ఆ వెలుతురును పట్టించుకోం, అట్లానే శరీరం పోయేది అని తెలిసి కూడా దానికోసం ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నామో గుర్తించాలి. పోయేదే అయినా ఇది పోయేది అని అనుకోనివ్వటం లేదు. కేవలం శరీరంకోసం బ్రతుకుతున్నాం అంటే ఇది ఎంత ప్రమాదమైనదో గుర్తించాలి. మెరుపు పోతుందని తెలుసు మనం వాడుకోం, అందుకే ఆ మెరుపే నయం. ఇట్లాంటి స్థితిలో మనం ఎన్నో జన్మలలో ఒకసారి మనిషి అయినప్పుడు దైవాన్ని గురించి ఆలోచించి, ఆ జ్ఞానాన్ని ఇచ్చే మహానుభావులని విశ్వసించి వారికి తగినట్లు బ్రతికగలిగితే, అట్లాంటి జన్మ కోటికి ఒకటైనా ఉంటుందో లేదో అని చెప్పవచ్చు. 'తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనం' మానవ జన్మలభించడమే గొప్ప అంటే, అట్లాంటి మానవ జన్మలో దైవాన్ని గుర్తించి బ్రతకడం, వైకుంఠ ప్రియులైన వారి దర్శనం లభించడం, వారి అభిమానం పొందటం ఎంత కష్టమో అనేది ఋషివాక్కు!! పరాశర మహర్షి వంటి వారికే అట్లా అనిపిస్తే ఇక మన గురించి ఆలోచించాలి. ఇవన్నీ మనిషికి చెప్పాల్సొచ్చింది, అది చెప్పడానికే రామావతారం. పురాణాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడేవే. వాటిని చదివి ఆ మార్గంలో పయనించినప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుంది. మన జీవితం సుఖమయంగా సాగుతుంది.

## నిలువెత్తు మానవత్వమే

# సినారె సాహితీ సంతకం

### హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు



**హైదరాబాద్, (నినాదం):** తెలుగు సాహిత్యంలో ఒక నిలువెత్తు మానవత్వపు సంతకమే సినారే సాహిత్య మని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. విశ్వనాథ కళాపీఠం, సిటీకళా శాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సిటీకళా లలో ఒక రోజు 'జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య సదస్సు' జరిగింది. ఈ సదస్సులో ఆచార్య దార్ల వెంకటే శ్వరరావు డా.సి. నారా యణరెడ్డి జీవితం, సాహిత్యం గురించి మాట్లా డారు. అధ్యాపకుడు,, కవి, పరిపాలనా దక్షుడు అయిన సినారెది తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమనీ, ఆయన రచించిన 'విశ్వంభర'కు జ్ఞానపీఠ్ పురస్కారం వచ్చిందని, అది సృష్టి ఆవిర్భావం నుంచి మానవుని అన్వే షణ అంతా శాస్త్రీయంగా వర్ణించిన కావ్యమని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహ రణం గా వివరించారు. ఐదు భాగాలుగా ఉన్న ఆ కావ్యంలో ప్రకృతిలోని పంచభూతాలను, మాన వునిలోని పంచేంద్రియాల స్పందనను సమన్వ యించిన ఒక అన్వేషణను తెలుపుతుందని వివరించారు. సుమారు ఎనభై ఏడేళ్ళ పాటు జీవించిన సినారె తన ప్రతి పుట్టినరోజుకీ ఒక పుస్తకం ఆవిష్కరించే వారనీ, ఆయన అరవై రచనలు పద్దెనిమిది సంపుటాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన కవిత్వంలో తెలుగు తనం, మానవత్వం, అభివ్యక్తి వైవిధ్యం నిండు ఉంటాయని ఆచార్య దార్ల పేర్కొన్నారు. విశ్వ నాథ సత్యనారాయణ గారి గురించి తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు





డాక్టర్ సిహెచ్. లక్ష్మణచక్రవర్తి, రావూరి భర ద్వాజ గురించి డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ఎన్. రజని మాట్లాడారు. ఉదయం ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్య క్షులు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.బాల భాస్కర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కోయికోటేశ్వరరావు, డాక్టర్ వెల్చాల కొండలరావు, డా.జె. నీరజ, విశ్వనాథ శోభనాద్రి, సదస్సు సంచాలకులు అవధానం సుజాత, అధ్యాపకులు డా.పి. కమల సుధారాణి, ఆచార్య కాకునూరు సూర్యనారా యణ మూర్తి, సుజాతా ఆజ్మీరా, డా.భాస్కర్, డా.మల్లికార్జున్‌లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానవక్తలను సత్కరించారు.

## కోటి రతనాల కవిత్వాన్ని

# మనకందించిన కవి దాశరథి

### హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డా. పి విజయ కుమార్



**హైదరాబాద్, (నినాదం):** కోటి రతనాల కవిత్వాన్ని మనకందించిన కవితాశరథి, శతవసంతాల దాశరథి అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి విజయ కుమార్ పేర్కొ న్నారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామ ర్స్ కళాశాల, తెలుగు భాషా సమితి సౌజన్యంతో 'సాహితీ మూర్తుల సాహిత్య సమాలోచన' పేరుతో ఒకరోజు జాతీయ సదస్సు దిగ్విజయంగా నిర్వహిం చారు. ఈ సదస్సులో దాశరథి గురించి జరిగిన మొదటి సమావేశానికి అధ్యక్షత వహించిన డా.పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ కాలం సృష్టిం చిన ధిక్కార స్వరం దాశరథిదని, దాశరథి కలం రాజరికం పునాదులను కుదిపివేసిందిని, ఉద్యమంలో నుంచి ఉదయించిన కవిగా దాశరథిని పేర్కొని, దాశరథి కవిత్వ సమాలోచన గురించి ప్రసంగించారు. మొదటి సదస్సులో ఏడుగురు అధ్యాపకులు, పరిశో ధక విద్యా ర్థులు, ఎం.ఏ తెలుగు విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ కళాశాల యాజమాన్యం డాక్టర్ విజయకుమార్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, డిగ్రీ, పీజీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిళ ఓటర్లదే హవా

- జిల్లాలో పురుష ఓటర్లు తక్కువే • మొత్తం 3,02,147మంది ఓటర్లు
- 1,54,744 మహిళలు 1,47,388 పురుషులు • 15 మంది ఇతరులు
- పురుషుల కంటే 7,356 మహిళ ఓటర్లు అధికం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన ఓటరు జాబితాలో మహిళ ఓటర్లదే హవా కొనసాగింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈసీ ఆదేశాల మేరకు జిల్లాలోని 12 మండలాల్లో అధికార యంత్రాంగం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. 12 మండలాల్లో పురుషుల కంటే మహిళ ఓటర్ల అధికంగా ఉన్నారు. వార్డులు, గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను ఫైనల్ చేసి గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఇదే తరహాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ఫైనల్ కానుంది. ఈ ఓటర్ లిస్టులో ఎలాంటి మార్పు ఉండే అవకాశం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జరిగే సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికలకు సంబందించిన ప్రక్రియ, నిర్వహణ ఏర్పాట్లపై వార్డు, గ్రామ పంచాయతీల వారిగా అధికారులు కసరత్తు పూర్తి చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొననుంది. గ్రామాల్లో ఆశావాహులు ఓటర్ల ప్రస్నం కోసం. ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

**జయశంకర్ జిల్లాలో మొత్తం ఓటర్లు...**

జిల్లాలోని 12మండలాల్లో మొత్తం 3,02,1471మంది ఓటర్లు ఉండగా వారిలో 1,54,744 మంది మహిళ ఓటర్లు, 1,47,388మంది పురుష ఓటర్లు 15మంది ఇతరులున్నారు. 12మండలాలను పరిశీలిస్తే పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 7,356మంది ఎక్కువగా ఉన్నారు. జిల్లాలోని 12మండలాలు, 248 గ్రామ పంచాయతీలకు గాను 580 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3,02,147 మంది ఉండగా వారిలో మహిళలు 1,54,744 మంది, పురుషులు 1,47,388 మంది, ఇతరులు 15 మంది ఉన్నారు.

**మండలాల వారిగా ఓటర్లు...**

**భూపాలపల్లి** మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 60 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 30,065 మంది ఉండగా వారిలో మహిళలు 15,358 మంది. పురుషులు 14,706 మంది ఉండగా ఇతరులు ఒకరు ఉన్నారు.

**చిట్యాల** మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 59 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 30,698 మంది ఉండగా వారిలో మహిళలు 15,818మంది, పురుషులు 14,818 మంది, ఇతరులు 2 ఉన్నారు.

**ఘన్‌పూర్** (ఎం)మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 58పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 33,235 మంది ఉండగా మహిళలు 17,072 మంది, పురుషులు 16,162 మంది, ఇతరులు ఒక్కరున్నారు.

**కాటారం** మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 57పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 30,785 మంది ఉండగా మహిళలు 15,894 మంది, పురుషులు 14,883 మంది, ఇతరులు 8 మంది ఉన్నారు.



**కొత్తపల్లిఘోరి** మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 33 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 16,446 మంది ఉండగా మహిళలు 8,424 మంది, పురుషులు 8,022 మంది ఉన్నారు.

**మహాదేవ్‌పూర్** మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 48పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 25,434 మంది ఉండగా మహిళలు 13,170 మంది, పురుషులు 12,262 మంది, ఇతరులు 02మంది ఉన్నారు.

**మహాముత్తారం** మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 42పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 20,913 మంది ఉండగా మహిళలు 10,622 మంది, పురుషులు 10,291 మంది ఉన్నారు.

**మల్హర్ రావు** మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 46పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 22,446 మంది ఉండగా మహిళలు 11,479 మంది, పురుషులు 10,967 మంది ఉన్నారు.

**మొగుళ్ళపల్లి** మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 56పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 30,353 మంది ఉండగా మహిళలు 15,433 మంది, పురుషులు 14,920 మంది ఉన్నారు.

**పలిమెల** మండలంలో 08 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 14పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 5,551 మంది ఉండగా మహిళలు 2,862 మంది, పురుషులు 2,689మంది ఉన్నారు.

**రేగొండ** మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 63పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 33,973 మంది ఉండగా మహిళలు 17,375 మంది, పురుషులు 16597 మంది, ఇతరులు ఒక్కరున్నారు.

**టేకుమట్ల**

మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 44పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 22,248మంది ఉండగా మహిళలు 11,237మంది, పురుషులు 11,011మంది ఉన్నారు.



## మార్కెట్

# దిగివచ్చిన ఫ్యూచర్ గోల్డ్

### తులానికి రూ.1.09లక్షల దిగువకు..!

పసిడి ధరలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల పెరుగుతూ వస్తున్నాయి. ట్రంప్ టారిఫ్, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ బలహీన నేపథ్యంలో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ జీవితకాల గరిష్ఠాలకు చేరాయి. తాజాగా భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశలు, విదేశీ మార్కెట్లలో బలహీనంగా ఉండడంతో పెట్టుబడి దారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు బుధవారం రికార్డు స్థాయి నుంచి దిగి వచ్చాయి. తులం ధర రూ.1.09లక్షల దిగువకు చేరాయి. అమెరి కాలో అంచనా వేసిన దానికంటే తక్కువ ఎంప్లాయిస్‌మెంట్ డేటా ప్రపంచంలోని యూఎస్ ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలను రేకెత్తిస్తుం దని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ వారం చివరలో విడుదల కానున్న ద్రవ్యోల్బణ డేటాను పెట్టుబడిదారులు జాగ్రత్తగా పర్యవేక్షి స్తున్నారు. ఈ గణాంకాలు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు వైఖరిపై సూచనలు ఇస్తాయని భావిస్తున్నారు. అక్టోబర్ డెలివరీకి బంగారం ఫ్యూచర్స్ ధర రూ.230 తగ్గింది. పది గ్రాములకు రూ. 1,08,830కి చేరుకుంది. డిసెంబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ రూ.249 తగ్గి రూ.1,09,839కి తగ్గింది. కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇటీవలి వరుస ర్యాలీల తర్వాత బంగారం ధరలు జీవనకాల గరిష్టానికి చేరాయి. విదేశీ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మధ్య లాభాల స్వీకరణకు మదుపరులు మొగ్గుచూపగా.. ఇది బంగారం ధరలపై ఒత్తిడి తెస్తున్నది. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి ఉంటుం దని భావిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ 'ఎక్స్' పోస్ట్‌లో భారత్, యూఎస్ రెండుదేశాలు స్నేహితులని.. సహ జ భాగస్వాములుగా పేర్కొన్నారు. మరో వైపు కామెక్స్ గోల్డ్ ఫ్యూ చర్స్ ఔన్సుకు 3,679.02 డాలర్ల వద్ద స్థిరపడ్డాయి. ఈ సంవ త్సరం ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 40 శాతం పెరిగా యి. 2024లో 27 శాతం పెరుగుదలను నమోదు చేసిన తర్వాత ఔన్సుకు 3,700 మార్కును దాటయని ఆగ్‌మాంట్ పరిశోధన విభాగాధిపతి రెనిషా చైనాని తెలిపారు. సెంట్రల్ బ్యాంకుల ద్రవ్య విధానాలు, యూఎస్ డాలర్ బలహీనపడడం, ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనడం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక ఆందోళనలు బంగారానికి డిమాండ్ పెంచాయన్నారు. యూఎస్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధానం సమీప భవిష్యత్‌లో బంగారం ధరల సెంటిమెంట్‌పై బలమైన సంకేతాలను ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.



# రాణించిన ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఫైనాన్సియల్, రియాలిటీ షేర్లు రాణించాయి. ఆటో, మీడియా స్టాక్స్ లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,504.36 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,235.42 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,643.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 104.5 పాయింట్లు పెరిగి 24,973.10 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ లాభాలను ఆర్జించాయి. అయితే, ఎంఅండ్ఎం, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆటో ఇండెక్స్ ఒక శాతం, ఐటీ ఇండెక్స్ 2.6శాతం వృద్ధిని నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంక్ ఇండె క్స్ 2.2శాతం, రియాలిటీ ఇండెక్స్ ఒకశాతం దాకా పెరిగింది. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 16శాతం ర్యాలీ చేశాయి. అవంతి ఫీడ్స్ 15శాతం, కోస్టల్ కార్పొరేషన్ షేర్లు 20శాతం, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ 4శాతం పెరిగాయి. వెల్స్పున్ లివింగ్ 8, అం విండ్ షేర్లు 4శాతం వృద్ధిని నమోదు చేశాయి.



# అనిల్ అంబానీకి మరో షాక్

### ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు




ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. రూ.2,929 కోట్ల మోసం కేసులో అనిల్ అంబా నీపై ఈడీ కొత్త మనీలాండరింగ్ కేసు దాఖలు చేసింది. రూ.2,929.05 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవలే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అనిల్ అంబానీపై కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులో అంబానీకి చెందిన సంస్థలపై సీబీఐ ఇటీవలే సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. సీబీఐ దాఖలు చేసిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఆధారంగా తాజాగా ఈడీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో వైపు రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అనిల్ అంబానీని ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే.

# మందగమనంలో అమెరికా ఆర్థికవృద్ధి



అమెరికా ఆర్థికవ్యవస్థ అంతర్లీనంగా మందగమన సంకేతాలు చూపిస్తోందని ఫిచ్ రేటింగ్స్ హెచ్చరించింది. ఉద్యోగాల వృద్ధిలో క్షీణత, వినియోగంలో తగ్గుదల, అధిక సుంకాలతో పుట్టుకొస్తున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు అందుకు కారణమని పేర్కొంది. తాజా ఆర్థిక డేటా ఈవిషయాన్ని ధ్రువీకరిస్తోందని తెలిపింది. 'అమెరికాలో మందగమనానికి ఆధారాలు ఇప్పుడు హార్డ్ డేటాలో కనిపిస్తు న్నాయి. సెంటిమెంట్ సర్వేలలో మాత్రమే కాదు' అని ఫిచ్ చీఫ్ ఎకనామిస్టు బ్రియాన్ కౌల్టన్ పేర్కొన్నారు. అమెరికా సుంకాల విధానంపై ఇటీవల వెలువడిన వివరణ అనిశ్చితిని తొలగించి నప్పటికీ.. అత్యధిక సుంకాలు ప్రపంచ వృద్ధి రేటు, అమెరికా ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపిస్తాయని ఫిచ్ హెచ్చరించింది. అమెరికా ఆర్థికవ్యవస్థ వినిమయం తగ్గడం, ఉద్యోగాల క్షీణత, సుంకాల షాక్‌ల పరిణామాలు ఎదుర్కొం టోంది. ఇప్పటివరకు లా భాలపై పరిమితులు మాత్రమే కనిపించినప్పటికీ ఈ సంవత్సరం చివరికి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 'అధిక ద్రవ్యోల్బణం నిజ వేతన వృద్ధి రేటు తగ్గిస్తుంది. యూఎస్ వినియోగదారుల ఖర్చులపై ప్రభావం చూపిస్తుంది. 2025లో ఇప్పటికే గణనీయంగా మందగమనం కనిపిస్తోంది. ఉద్యోగాల వృద్ధి కూడా భారీగా తగ్గింది. వలసల కట్టడి ప్రభావం శ్రామికశక్తి పెరుగుదలలోనూ ప్రతిబింబిస్తోంది' అని ఫిచ్ తెలిపింది. పెరు గుతున్న ఆర్థికలోటు 2026లో డిమాండ్‌కు మద్దతివ్వాల్సి ఉంది. కానీ, అమెరికా వార్షిక సగటు జీడీపీ వృద్ధి రేటు వచ్చే ఏడాది 1.6 శాతం కంటే తక్కువ ఉంటుందని ఫిచ్ అంచనా వేస్తోంది. ఫెడరల్ రిజర్వ్ త్వరగా రేట్లు తగ్గిస్తుందని ఈ ఏజెన్సీ భావిస్తోంది. సెప్టెంబర్, డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్లు ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇక, సుంకాలు ఉన్నప్పటికీ చైనా ఎగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయని పేర్కొంది. ఆర్థిక సడలింపులు, కరెన్సీ విలువ తరుగుదల అందుకు దోహదపడినట్లు వెల్లడిం చింది. ద్వితీయార్థంలో యూరోజోన్ వృద్ధి నెమ్మదించనుంది. అమెరికా, యూకే, జర్మనీ, జపాన్‌లలో దీర్ఘకాలిక ప్రభుత్వ బాండ్ల పెరుగుదల కూడా ఒత్తిడి ఎదుర్కొంటోందని ఫిచ్ వెల్లడించింది. భారత వృద్ధి అంచనాలను కూడా ఫిచ్ సవరించింది. జూన్‌లో 6.5 శాతంగా పేర్కొనగా.. దానిని 6.9కి మార్చింది. దేశీయ డిమాండ్ వృద్ధికి ఇది చోదక శక్తిగా పని చేస్తుందని అభిప్రాయపడింది.

## దిగొచ్చిన ఐఫోన్ 16 ధరలు

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ను లాంచ్ చేసింది. ఈనేపథ్యంలో ఐఫోన్ 16 ధరలను తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. గరిష్ఠంగా రూ.10వేల వరకు తగ్గించింది. గతే డాది సెప్టెంబర్‌లో విడుదలైన ఐఫోన్ 16 128జీబీ వేరియంట్ ధర అప్పట్లో రూ.79,900గా నిర్ణయించింది. దాన్ని తాజాగా రూ.69,900కు తగ్గించింది. అలాగే ఐఫోన్ 16 ప్లస్ ధరను కూడా తగ్గించింది. 128జీబీ వేరియంట్ ధర రూ.89,900 నుంచి రూ.79,900కి తగ్గింది. 256జీబీ వేరియంట్ ధర రూ.99,900 నుంచి రూ.89,900కి తగ్గింది. అయితే ఐఫోన్ 15, ఐఫోన్ 14 ధరల తగ్గింపుపై యాపిల్ ఇంకా ఎటువంటి స్పష్టతనివ్వలేదు. గత ధోరణులను బట్టి చూస్తే వీటిపై కూడా త్వరలోనే రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు తగ్గింపు ప్రకటించే అవకాశముంది.

## యాపిల్ యాడ్‌లలో ఎప్పుడూ

# 9:41 సమయమే ఎందుకు?




దైనా వాచ్‌ను కొనుగోలు చేయగానే సాధారణం గా అందులో సమయం 10:09 గంటలను సూచిస్తుం టుంది. అయితే ప్రముఖ దిగ్గజ సంస్థ యాపిల్ విడుదల చేసే ఐఫోన్‌లు ఐప్యాడ్ లేదా మ్యాక్‌బుక్‌లలో మాత్రం ఎప్పుడూ సమయం ఉదయం 9:41 గంటలనే సూచిస్తుంటుంది. ఏదో ఒక సమయాన్ని సెట్ చేసే అవకాశం ఉన్నప్పటికీ ఈ ప్రముఖ సంస్థ కేవలం 9:41 సమయాన్నే తమ టైమ్‌స్టాంప్‌గా వాడడానికో కారణం ఉంది. ఇంతకీ ఈ మ్యాజిక్ మినిట్ వెనుక ఉన్న రహస్యం ఏంటి? యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ 2007లో మొదటి ఐఫోన్ ను ఆవిష్కరించారు. ఉదయం 9 గంటలకు లాంచ్ ఈవెంట్ ప్రారంభమైతే దానికి సంబంధించిన అన్ని పలు కీనోట్‌లను చర్చించడానికి 42 నిమిషాలు పట్టింది. వినియోగదారులకు ఐఫోన్‌ను రివీల్ చేసే సమయానికి వారి వాచ్‌లలో ప్రస్తుతం అవుతున్న సమయమే ఫోన్‌లోనూ చూపించాలని యాపిల్ కంపెనీ ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే ఫోన్ స్క్రీన్‌పై సమయం ఉదయం 9:42 గంటలుగా సెట్ చేసింది. అనంతరం

యాపిల్ సంస్థ నిర్వహించే లాంచ్ ఈవెంట్లు 41 నిమిషాల్లోనే పూర్తయిపోతుం డడంతో అదే సమయాన్ని చూపించాలనే ఉద్దేశంతో స్టీవ్ జాబ్స్ రివీల్ సమయాన్ని 9:41కు మార్చారు. అలా నాటి నుంచి అన్ని ఐఫోన్లపై టైమ్ 9.41గా స్థిరపడిపోయింది. ఐప్యాడ్, మ్యాక్‌బుక్‌కు కూడా ఇదే ఆనవాయితీని కొనసాగిస్తున్నారు. యాపిల్ వాచ్‌ను మాత్రం దీన్నుంచి మినహాయించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు.

## ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన. దొరల గడీలను కుల గోట్టిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ కొనియాడారు. ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న విగ్రహానికి పూల మలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతి ఐక్యతకు ఐలమ్మ చిహ్నమని చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఒక్క రజక జాతి కోసం ఐలమ్మ పోరాటం చేయలేదని సబ్బండ వర్గాల ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసిందని దిన్ని ఎవరు కూడా విస్మరించొద్దని అన్నారు.ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి ఐకత్యను చాటలనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతరాజు రమేష్, జిల్లా నాయకులు, నరేశ్, సిబ్బుల స్వామి, లచ్చపేట స్వామి, నిరంజన్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ మంజల్కర్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూల శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ మంజూల్కర్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర సంక్షేమ సంఘానికి నిరంతరం పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని సూచించారు. వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అణచివేతపై తిరుగుబాటు చాకలి ఐలమ్మ





### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్10,(నినాదం):** సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయక మని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ కుల సంఘాల ప్రతినిధుల తో కలసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారని, ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారెడ్డిని సన్మానించిన రాగిరి మోహన్ రెడ్డి

**నాచారం, సెప్టెంబర్ 10 (నినాదం) :** బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎన్నికైన మేకల శిల్పారెడ్డిని సన్మానించిన మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి



## మర్పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**వికారాబాద్, సెప్టెంబర్ 10(నినాదం):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం రాష్ట్ర స్థాయి జనతా గ్యారేజ్‌గా మారినట్లే, మర్పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే జనతా గ్యారేజ్‌లా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైతులు యూరియా కోసం కష్టపడుతుంటే వారిని పరామర్శించే నాయకులపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కూర్చున్నారు. నాడు ఉన్న బంగారు బాతురుములని ఏద్దేవా చేసిన వారు నేడు అక్కడే ఉన్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కూడా డాక్టర్ ఆనంద్ విమర్శలు గుప్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను మరచి రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదని, నిజంగా రాజకీయాలే చేయాలనుకుంటే రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని అన్నారు. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



మాట్లాడుతూ, ఈ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే కాకుండా ప్రజల అవసరాల కోసం కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చేయాల్సిన పనులు, ఆన్లైన్ సేవలను ఉచితంగా అంధించే కేంద్రంగా పార్టీ కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతిరోజు ఒక నాయకుడు కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా చూస్తామని అన్నారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్, మర్పల్లి మండల నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మాజీ సీఎం కేసీఆర్ పాటలకు నృత్యాలు చేస్తూ పాటలను అస్వాధించారు.

### జలమండలి సమస్యలపై..

## కార్పొరేటర్ సమీక్ష



**నాచారం, సెప్టెంబర్ 10 (నినాదం) :** నాచారం డివిజన్‌లోని జలమండలి సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్‌లో ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన పనులను ఇదివరకే ప్రారంభించడం జరిగింది. తొందరలోనే పనులు పూర్తి అయ్యేలా చూడాలని జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించారు. కొత్తగా ఎనిమిది ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి, శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్ 3, 5, 7లలో కొత్త మంచినీటి పైప్ లైన్ కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 10 (నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపాలిటీలు కార్పొరేషన్లు అభివృద్ధి చెందుతేనే తద్వారా తెలంగాణ అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ లో హెచ్ఎిఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత పది సంవత్సరాలు అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు రాజు యాదవ్ ,లక్ష్మణ్ నాయక్, యాదగిరి, బాలరాజు, డివిజన్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వీర వనిత చాకలి ఐలమ్మ

### డిఆర్ఓ సంగీత

**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (నినాదం) :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్థంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్థంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం



పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (నినాదం):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ అగ్ని కణం, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బి సత్యం అధ్యక్షతన షాపూర్ నగర్ శుభం హెటల్ సెంటర్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఐలమ్మ చిన్నతనంలోనే తమ భూమిని, పండించిన పంటను ఆక్రమించుకోవడానికి వచ్చిన విసునూరు రామచంద్రారెడ్డి గుండాలపై కమ్యూనిస్టు పార్టీ అండతో తిరగబడి తను పండించిన పంటను ఇంటికి చేర్చిన వీర వనిత ఐలమ్మ అని పేర్కొన్నారు. వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం సెప్టెంబరు10న వీరనారి ఐలమ్మ వర్ధంతి నుండి దొరల భూస్వాముల నిజాం పరిపాలన అంతమైన, సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆనాడు భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారని వాపోయారు.ఆనాడు జరిగిన సాయుధ పోరాటంలో కుల మతాలకు అతీతంగా హిందువులు, ముస్లిం ప్రజలంతా



ఐక్యమై ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో దొరల, నిజాం, రజాకార్ల సైన్యాల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ భూమిలేని పేదలకు దాదాపు 30 లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా అండతో పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదని వివరించారు. ఎర్రజెండా త్యాగాన్ని ఈరోజు కొన్ని మతోన్మాద శక్తులు ఆ రోజు జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల తిరుగుబాటుగా వక్రీకరిస్తున్నారని అన్నారు. వీరనారి అయిలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, కే శీను, తిమ్మప్ప, భాష ఆంజనేయులు, సైదులు లక్ష్మి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

### కార్పొరేటర్ శ్రావణ్



**అల్వాల్, సెప్టెంబర్ 10 (నినాదం):** మల్కాజ్గిరి డివిజన్ మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. డివిజన్లోనిసీతారాంనగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీ, బస్తి లలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామన్నారు. అనంతరం బలరాంనగర్ వేసిన నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను పరిశీలించారు.పనులలో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం డి. ఈ మహేష్, రమేష్, మదన్, సాయిబాబా, రమేష్, సాయి సుమంత్, వర్ష, నాగరాజ్, వెంకటేష్, బాలమణి పాల్గొన్నారు..

## ఐలమ్మ చిత్రపటానికి నివాళులు



**అల్వాల్, సెప్టెంబర్ 10 (నినాదం) :** చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలువెస్ట్ వెంకటాపురం డివిజన్ ఇందిరా నగర్ కాలనీ చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రజక సురేష్, శ్రీనివాస్ , సంపత్ ,ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గుండు అశోక్, , సత్యనారాయణ, ఎల్ఐసి శీను , పవన్, నాగరాజు, శీను, మహబూబ్ ,ఇమ్రాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై విద్యార్థుల చర్చ

**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల (స్వ.ప్ర.)తెలుగుశాఖ, కళాశాల భాషాసంస్కృతిక విభాగం, జాతీయ సేవాపథకం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణా దినోత్సవం సందర్భంగ తరగతిగది స్థాయిలో విద్యార్థిచర్చ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమ సమన్వయకర్త, తెలుగుశాఖ అధ్యక్షులు డా. మట్టా సంపత్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో విద్యార్థులు యువత ఆత్మహత్యలు - ఒక ఆలోచన అనే అంశంపై బృందచర్చ చేశారు. ఆత్మహత్యలకు దారితీస్తున్న పరిస్థితులను సమీక్షస్తూ అదుపాజ్ఞలేని కుటుంబ వాతావరణం, యోగ్యత లేని ప్రేమలు, మానవహక్కుల ఉల్లంఘన వంటి కౌటుంబిక అంశాలు, ఆన్ లైన్ బెట్టింగ్, మధ్యం, ఇతర మాదకద్రవ్యాలు, విపరీతమైన సెల్ ఫోన్ వాడకం, ఏకాంతంలో చేసే అనుచిత కార్యక్రమాలు వంటి వ్యసనాలు, దోపిడీ, దొంగతనం, అత్యాచారం వంటి అహాంఘిక కార్యకలాపాల వలన, పోటీచదువులు నిరుద్యోగ స్థితిని తట్టుకోలేని మానసిక స్థితుల కారణంగా ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తించారు. ఆత్మహత్యలలో యువత శాతమే ఎక్కువ అవుతున్న తరుణంలో విద్యార్థులు తమ వంతు కర్తవ్యంగా మనిషి తోటి మనిషికి ప్రేమను మానవతను పంచాలని, ఒత్తిడిలో



ఉన్నవారికి భరోసా ఇవ్వాలని, ఆవేశపూరిత తగాదాలకు స్వస్తి పలుకాలని, క్రమశిక్షణతోబాటు ఆత్మస్థయిర్యం కలిగించే కార్యక్రమాల పట్ల ప్రచారం పెంచాలని, ధ్యానం యోగా వంటి సాత్వికవిధానాలవైపు దృష్టి మరల్చాలని విశ్లేషించారు. ఈ బృందచర్చలలో బీ. కామ్. రెండవ సంవత్సరం, బీ యెస్సీ. మూడవ సంవత్సరం విద్యార్థులు అధ్యాపకులు రామస్వామి, నరేశ్, శైలజ, సాయిసురేశ్ పాల్గొన్నారు.

## లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజెపిలో చేరిక

**అల్వాల్, సెప్టెంబర్ 10(నినాదం):** తెలంగాణ రాష్ట్రలోక్సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి మరియు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శ్రీనివాస్ వర్మ తెలిపారు. గురువారం రోజు 11 సెప్టెంబర్ ఉదయం 10 గంటలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపిలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు.



## శాలివాహన విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేత



**సిద్దిపేట, నినాదం :** నంగునూరు మండల కేంద్రం లో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శాలివాహన విగ్రహం ఏర్పాటుకు 10,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు, రఘుపతి,గోవిందరం రవి,రాధరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్ గూడలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు కృషి

### వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్10,(నినాదం):** ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు సఫిల్ గూడ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది, రజక సంఘం సభ్యులు విగ్రహ ఏర్పాటుకై వారు చేసిన విజ్ఞప్తిని, మేము అతి త్వరలో మైనంపల్లి హనుమంతరావు తో మాట్లాడి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బి కె శ్రీనివాస్ , మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్ , ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షులు సత్య మూర్తి, వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు యూసఫ్, సీనియర్ నాయకులు గుండా నిరంజన్ రాందాస్ సంతోష్, రజక సంఘం సభ్యులు, పి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి



**నాచారం, సెప్టెంబర్ 10 (నినాదం):** మల్లాపూర్‌లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ గారి వర్ధంతి. కులాలకు,పార్టీలకు అతీతంగా అతిత్వరలో మల్లాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ నెమలి అనిల్ కుమార్. తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మ కి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.

## ఐలమ్మకు నివాళులర్పించిన కార్పొరేటర్



**నాచారం, సెప్టెంబర్ 10 (నినాదం) :** ఈసీఐఎల్ చౌరస్తా లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ తెలంగాణ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. సామాన్య మహిళగా పుట్టి అసామాన్యమైన ధైర్యం చూపించి భూదోపిడీదారుల అణచివేతకు ఎదురు నిలిచి రైతాంగానికి న్యాయం సాధించారు. ఆమె పోరాటం పేదలకు, కూలీలకు, ముఖ్యంగా మహిళలకు హక్కులపై అవగాహన కలిగించింది. సమానత్వం కోసం, స్వాభిమానంతో జీవించాలనే స్ఫూర్తిని ఆమె చూపిన మార్గం నేటికీ వెలుగునిస్తోంది అని కార్పొరేటర్ తెలియజేశారు.

# వెట్టి చాకిరి విముక్తి కై పోరాటం చేసిన వీరనారి ఐలమ్మ

**బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఇంగిలే రామారావు**

**ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బిసి సంక్షేమ సంఘం నియోజక వర్గ ఇన్చార్జ్ ఇంగిలే రామారావు అన్నారు. బుధవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట లోని ఇందిరా నగర్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రామా రావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడు తూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించినటువంటి చాకలి ఐలమ్మ బాల్యవివాహం చేసుకున్నారని దేశ్ముక్, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాటాలు చేశారని భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆమె నడిచినటువంటి బాటలోనే ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలనకు చరమగీతం పాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

**చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఘన నివాళులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం):** చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్ హుజు రాబాద్ డివిజన్ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువ ను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని బీసీ ఆజాద్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె వీరత్వాన్ని ఆయన మననం చేసుకున్నారు. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని పిలుపించు కొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ మొదటి వరుసలో ఉన్నారని ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు.

# స్వేరోస్ నూతన మండల కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం) :** రాష్ట్ర మాజీ అడిష నల్ డీజీపీ స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు స్వేరోస్ జమ్మి కుంట మండల నూతన కమిటీని ఎన్నుకు న్నట్లు హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గడప రాజు స్వేరోస్ సీనియర్ నాయకులు ఎర్ర రాజు జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని జ్ఞాన యుద్ధం చేస్తూ యువత ను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా స్వేరోస్ కార్యక్రమాలు నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు. స్వేరో స్ జమ్మికుంట అధ్య క్షుడిగా శివరాత్రి వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా శ్రీకర్ ఉపాధ్యక్షుడిగా అజయ్ అధికార ప్రతినిధి గా కార్తీక్ సంయుక్త కార్యదర్శిగా వినయ్ యశ్వంత్ లను నియమించడం జరిగిందని వారు తెలిపారు.

# బీజేపీ చేరిన పలువురు మహిళలు




**హుస్నాబాద్ సెప్టెంబర్ 10 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణానికి చెందిన పలువురు మహిళలు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాలన మెచ్చి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, మహిళా మోర్చా నాయకురాలు లకావత్ శారద, కాదాసు దీపికా ఆధ్వ ర్యంలో బీజేపీ లో చేరారు. చేరిన వారిలో లకవత్ పార్వతి, భూక్యా పద్మ, ప్రియాంక, రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య మహిళలను మెదక్ పార్లమెంటు సభ్యుడు శ్రీ. రఘు నందన్ రావు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ,మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, సుదగోని చిన్మాయి, రాకేష్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో న్యూట్రీషన్ వారోత్సవాల వేడుకలు

**ముఖ్య అతిథిగా రెనే గ్రూప్స్ ఆఫ్ హెూస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి**



**కరీంనగర్, సెప్టెంబర్ 10 (నినాదం) :** బుధవారం రోజు స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళా శాలలో జాతీయ పోష కాహార వారోత్సవ వేడుకలను ఆల్ఫోర్స్ న్యూట్రిషన్ నోవా 2025 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రెనే గ్రూప్స్ ఆఫ్ హెూస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ డాక్టర్ బుర్ర స్ఫూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర స్ఫూర్తి మాట్లాడుతూ, మనం తినే ఆహారం పైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని, మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, ఫైబర్, సూక్ష్మ పోషకాలు అన్నీ ఉండేలా చూసుకోవాలని, వివిధ రకాల ఇన్ఫెక్షన్లు , రోగాలను తరిమికొట్టేందుకు, రోగనిరోధక వ్యవస్థ, ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్ లపై ఆధారపడి ఉంటుందని, ఇవి శరీరానికి పుష్కలంగా అందితేనే, రోగ నిరోధక వ్యవ స్థ బలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడు తూ. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7వ తేది వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలను, దేశ ప్రజల లో పోషకాహారం , ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వారోత్స వాలను నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేందుకు పాటించాల్సిన విషయాలను నేర్పించేందుకు విద్యార్థినుల ద్వారా వివిధ ప్రదర్శనా కార్యక్రమాలను , అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ముఖ్య అతిథి డైటీషియన్ డా.బి స్ఫూర్తి లతో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, న్యూట్రిషన్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకం

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ రోడ్డు చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమా లలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపుని చ్చారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘాల నాయకులు కొత్తకొండ రాజయ్య, రాచకొండ నరేష్, కొత్తకొండ శ్రీనివాస్, పూసాల శ్రీకాంత్, పున్నం శ్రీనివాస్, రామడుగు సంపత్, పూసాల సంపత్, జంగాలపల్లి శంకర్, గూడ లక్ష్మి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారం



**జమ్మికుంట, సెప్టెంబర్10 (నినాదం) :** విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ ప్రాంత మండల ప్రముఖ్ గా దేవులపల్లి నవీన్ ను, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి విద్యా సాగర్ బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు గుండా వరప్ర సాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వ హించిన సమావేశం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రచార ప్రముఖ్ బాలస్వామి విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ విశ్వ హిందూ పరిషత్ గోరక్షక్ ప్రాంత టోలి ఊట్కూరి రాధా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారమని, గోవు సంరక్షణ కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్య సంపద ఎంతో ఉపయోగకరమని ,గో హత్య మహా పాపమని రాబోయే రోజుల్లో భారత ప్రభు త్వం గోవు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండ లానికి గోచర భూములను 25 ఎకరాలు తగ్గకుండా ఏర్పాటు చేయాలని కోరారు .గోవులను సంరక్షిం చేటువంటి రైతులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల 2000 రూపాయలు సంరక్షణ కింద అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశం ప్రపం చ దేశాలకు విశ్వగురుగా మారిందని, ఆర్థిక రంగంలో ప్రపంచంలో మూడవ స్థానంలో చేరుతుందన్నారు. ప్రపం చానికి శాంతి మార్గాన్ని చూపిందని, ప్రపంచానికి హిం దూ శక్తిని బాహాటంగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి కూన మల్లేశం, సంఘ పెద్దలు ఎక్కటి రఘుత్వం రెడ్డి, సంధిలో సారంగపాణి, కురిమిళ్ళ అశోక్, డింగరి రవికు మార్, ఇంగిలే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యారంగానికి మార్గదర్శకం అల్ఫోర్స్ విద్యాసంస్థ

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ.నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక అవుట్స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్ అవార్డు**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం):** విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చుని వ అన్ని రంగాలలో రాణింపచేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్-టెక్నో పాఠశాలలో ప్రముఖ సంస్థ అయినా ఇండియన్ స్కూల్ అవార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే ప్రతిష్ఠాత్మక అవార్డును పొందిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు చాలా విశిష్టంగా ఉత్తమంగా విద్యారంగా అభివృద్ధికై సేవలను అందించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతూ ప్రతిష్టాత్మకమైన ఐఐటిలలో, ఐఐఎంలలో, ఎన్ఐటిలలో, ఎయిమ్స్ లలో, ప్రఖ్యాత మెడికల్ కళాశాలలో, సివిల్ సర్వీసెస్ లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల యొక్క పాత్ర చాలా అత్యుత్తమైనదని ప్రధానంగా విద్యారంగంలో, క్రీడారంగంలో అగ్రగామిగా ఉండడమే కాకుండా విద్యార్థుల్లో చైత న్యాన్ని నింపుతూ పలు విజయాలకు వేదిక అవుతున్నదని హర్షం వ్యక్తం చేశారు . విద్యాసంస్థల ఆనందం నాటి నుండి తరగని ఉత్సా హంతో దృఢ సంకల్పంతో చక్కటి ప్రణాళికలు రూపొందించి విద్యార్థులకు చాలా సులభతరంగా బోధించడం జరుగుతుందని, విజయాలు సాధించిన జరుగుతున్నామని చెప్పారు.ఇప్పటివరకు అల్ఫోర్స్ విద్యాసంస్థలకు అనేక అంతర్జాతీయ, జాతీయ స్థాయి పురస్కారాలు రావడం వాటి యొక్క విద్యా విధానానికి ఒక్క గొప్ప ప్రశంసాన్ని గుర్తు చేస్తూ, ఢిల్లీకి చెందిన ప్రముఖ సంస్థ ఇండియన్ స్కూల్ అవార్డ్స్ వరల్డ్ ట్రేడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్ లో సంయుక్తంగా ప్రధానం చేయడం జరిగిందని. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అవార్డు బాధ్యతను పెంచినదని, రానున్న రోజుల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప మార్గదర్శకమని హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడం పట్ల జిల్లాలోని పలు విద్యాసంస్థల యజమాన్యాలు, విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యాసంస్థల సిబ్బంది శు భాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

**తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించండి**

**ఎమ్మెల్సీ , సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య**




**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమా లను విజయవంతం చేయాలని , 17 సెప్టెంబర్ న తెలంగాణ విమో చన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ , సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య పిలుపునిచ్చారు. బుధవారం రోజున అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సేవా పక్షం జిల్లా కార్యాశాల జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమురయ్య హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో రక్తదాన శిబిరాలను నిర్వహిం చాలన్నారు.18న స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఆత్మనిర్భర భారత్ , వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టా లన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలి పారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం , జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్ సందర్శన కార్యక్రమాలను, నిర్వహించాలన్నారు. 27 న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ మాజీ మేయర్లు సునీల్ రావు, డి శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్, వాసాల రమేష్ కన్నెబో యిన ఒదెలు, బీజేపీ జిల్లా ప్రధానకర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, ,సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ దుర్శెట్టి సంపత్, గుర్రాల నిర్మల దేవి, జిల్లా అధికార ప్రతనిధులు బోంతల కళ్యాణ్ చంద్ర ,అలివేలు సమ్మిరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, దండు కొమురయ్య, బిజెపి జిల్లా పదాది కారులు, మండల పట్టణ. జోన్ .అధ్యక్షులు జెడ్పీటీసీ ప్రబరీలు సేవా పక్షం మండల కన్వీనర్లు కో కన్వీనర్ పాల్గొన్నారు.

**నైజాం అరచకాలకు వ్యతిరేకంగా పోరాడిన**

# వీర వనిత చిట్యాల ఐలమ్మ

**బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం) :** భూ పెత్తందారు లు, నైజాముల అరచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రతిమ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి మాజీ మేయర్ సునీల్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం పోరాట స్ఫూర్తిని స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... తొలి భూ పోరాటానికి, సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అన్నారు. ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీస్కోవాలని అన్నారు. భావి తరానికి ఐలమ్మ చూపిన తెగువ స్ఫూర్తి దాయకం అని... ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీస్కోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుల వర్ధంతి జయంతి లను జరుపుకుంటూ... వారి స్మరించుకొవాలని పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని యువత ఆదర్శంగా తీస్కోవాలని అన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉద్యమించాలి

**భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్**

**చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం) :** దొరల పాలనకు చమర గీతం పాడి భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జమ్మికుంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ అన్నారు. వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ వద్దగల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం రజాకర్లపై విరోచిత పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహిళ అని మహిళలోకానికి చాకలి ఐలమ్మ ఒక స్ఫూర్తి అని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆమె పద్ధతి సందర్భంగా ఘన నివాళు లు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్



ఆలేటి శ్రీరామ్ టిఆర్ఎస్ నియోజకవర్గం యూత్ నాయకులు జెకె కార్మిక నాయకుడు సామ్రాజ్యం ద్రావిడ కళామండలి నాయకులు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియాతో రైతులకు లాభం

**వ్యవసాయ సంచాలకులు గుండా సునీత**

**మాచనపల్లిలో నానొ యూరియా పై రైతులకు అవగాహన**



**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం):**మాచినపల్లి గ్రామంలోని తిరుపతిరెడ్డి రైతు వరి పొలంలో నానో యూరియా పిచికారి అవగా హన కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ, హుజురాబాద్ డివిజన్ లో వరి పంట 80% వరకు 3 వ దశ యూరియా వాడకానికి తయారుగా ఉన్నదని ఈ యొక్క 3 వ దశ నానో యూరియా వాడకానికి సరైన సమయమని తెలిపారు. రైతులు పురుగు మందులతో పాటు ఈ న్యానో యురియాని కూడా కలుపుకొని వాడుకోవాలని రైతులకు సూచించారు. కొన్ని రకాల పురుగుమందులతో నానో యూరియా కలిసే గుణం లేకపోవడం వలన కచ్చితంగా రైతు ఈ నానో యూరియా తోపాటు తను పిచాకారి చేయదలచిన పురుగుమందును ఒక డిస్పోజల్ గ్లాసులో కలిపి 15 నుంచి 20 నిషాలు వేచి ఉండి, కలిపిన మిశ్రమం పగలనట్టయితే స్ప్రే కి వాడుకోవచ్చుననీ తెలిపారు. నానో యూరియా వల్ల లాభాలు..నానొ యూరియా వల్ల చాలా లాభాలు ఉన్నా యని నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు, రైతు లు స్ప్రే చేసిన వెంటనే ఆకులోని పత్ర రంధ్రాల ద్వారా మొక్క నానో యూరియాను వెంటనే స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. ఇఫ్కో వారి నానో యూరియాలో 20% నత్రజని ఉండడం జరుగుతుంది అంటే ఒక బాటిల్ నానో యూరియా 45 కిలోల ఒక యూరియా బస్తా తో సమానం అని పేర్కొన్నారు.నానో యూరియా వాడకం వలన కూలీల ఖర్చు తగ్గి వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది అని తెలిపారుపంట దిగుబడి పెరుగుదల: పంట దిగుబడి 8-12% వరకు పెరుగుతుందని అంచనా వేశారు. సాంప్ర దాయ యూరియాలో దాదాపు 30-50% నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుందని తెలిపారు. నానో యూరి యాలో మొక్క నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా తీసుకోబడుతుంది కనుక తక్కువ నానో యూరియాతోనే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచినపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రజాకార్ల ఆగడాలను అరికట్టిన వీరనారి ఐలమ్మ

**ప్రభుత్వం ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలి**

**రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్, జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్**



**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం) :** రజాకార్ల ఆగడాలను అరిక ట్టిన చాకలి ఐలమ్మ 45వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు రజాకార్ల ఆగడాలను తరిమి కొట్టిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 45వ వర్ధంతిని పురస్కరించుకొని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డు చాకలి ఐలమ్మ చౌక్లో 41 వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, నాటి నైజాం నిజాం దొరల ఆటవిక విధానాలపై పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ పేదల కోసం భూస్వాదిన పోరాటం చేసిందని మహిళలపై జరిగిన హింసలను ఎదిరించి దొరలపై తిరుగుబాటు జండా ఎగురావేసింది ఆడబిడ్డ ఐలమ్మ పోరాటం ఒక వర్గానికి పరి మితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు పరిమిత మయ్యారని ఆమె విగ్రహాన్ని హైదరాబాద్లో ట్యాంక్ బండ్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా నెలకొల్పాలు అన్నారు అలాగే చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రజకులు ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కొల్లూరి కుమార్, కొత్తకొండ రాజయ్య, గంగిపల్లి నరేష్, రాచకొండ శ్రీను, రాచకొండ వంశీ, తృప్తి నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకుసాగాలి

## కలెక్టర్ రాహుల్‌శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు



ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం, బోధన విధానాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరీ నిర్మాణం, డ్యుయల్ డెస్క్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్య ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచు గదులను పరిశీలించారు.

వంట సామాన్లు భద్రపరచుకు ఇనుప కేజ్ ఏర్పాటు చేయడం బావుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఎస్ ఓ స్వప్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సమాజంలో అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికి కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటకంతో పాటు సంరక్షించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ (ప్రతినిధి సెప్టెంబర్ 10 నినాదం):** మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.బుధవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ "దశమి లాబ్స్ ఫార్మా" కంపెనీలో వనమహోత్సవం కింద మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అయితే వాటిని సంరక్షించకపోవడం వల్ల అవి ఎండిపోతాయని, అలా కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, అందుకు నిరంతరం మొక్కలకు నీరందించాలని అవసరమైతే డ్రిప్ సౌకర్యం ద్వారా నిరందించాలని, లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని సూచించారు. దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ బాగుందని, పర్యావరణాన్ని కాపాడడానికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు .మొక్కలు నాటడంతోపాటు ,ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలని చెప్పారు. అవసరమైతే కంపెనీలో అందుబాటులో ఉన్న స్థలంలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నల్గొండ లాంటి ప్రాంతానికి ఇలాంటివి ఎంతగానో అవసరం అవుతాయని,ఇందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , దశమి సంస్థ ప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకన్న , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**ఎల్కతుర్తి. సెప్టెంబర్10(నినాదం):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలతో పాటు, మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తంగళ్ళపల్లి జంపయ్య, నాయకులు భువనగిరి ఐలయ్య, వెంకటరమణ, రవి, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గోలి రాజేశ్వరరావు, ఎంపిటిసి మాజీ ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఏల్పూరి స్వామి, ముప్పు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 10(నినాదం):** ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి



అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరపున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు .రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు. వారి వెంట ఎం జి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ ,ఎలక్ట్రిసిటీ డి ఈ నదీం అహ్మద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆక్రమణకు గురవుతున్న ఫారెస్ట్ కార్యాలయ స్థలం

**ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్నా పట్టించుకోని అధికారులు**

**ఫారెస్ట్ అధికారుల దృష్టిలో ఈ కార్యాలయం ఉన్నట్లా.. లేనట్లా..?**




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం):** ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరి వచ్చి పోయే వారందరికీ దర్శనమిస్తున్న ఈ కార్యాలయం ప్రభుత్వానిదా.. లేక ప్రైవేటు వ్యక్తులదా.. అనే అనుమానం పలువురిలో వ్యక్తం అవుతుంది. పెంకు టిల్లుతో శిథిలావస్థలో ఉన్న ఈ భవనం వైపు ఎవరు కూడా కన్నెత్తి చూడడం లేదు.. చివరకు కొందరు వ్యక్తులు కార్యాలయ స్థలాన్ని ఆక్రమించుకొని షాపులు ఏర్పాటు చేసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో దగ్గరలో ఫారెస్ట్ అధికారి కార్యాలయం (పెంకుటిల్లు) ఉంది. ఈ కార్యాలయం వినియోగంలో లేక ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. ఈ భవనం స్థలం ప్రభుత్వానికి చెందినదా.. లేక ప్రైవేటు వ్యక్తులదా అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని ఏళ్ల క్రితం ఇందులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కార్యాలయంగా ఉపయోగించారు. తదనంతరం పట్టణంలోని కేడిఆర్ నగర్ లో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఏర్పాటు చేయడం, వనపర్తి జిల్లా అయిన తర్వాత పెబ్బేరు రోడ్డులో ఏకో పార్క్ సమీపంలో అటవీ శాఖ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆ కార్యాలయాల నుంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో శిథిలావస్థకు చేరిన ఈ ఫారెస్ట్ భవనాన్ని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కొందరు అక్రమార్కులు స్థలాన్ని ఆక్రమించుకొని షాపులు నిర్వహిస్తున్నారు. ఫారెస్ట్ శాఖకు చెందిన అధికారులకు ఈ విషయం తెలుసా..లేదా..అనే సందేహం వ్యక్తం అవుతుంది. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులో ఎంతో విలువైన స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు కాపాడుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై వనపర్తి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఫర్వేజ్ అహ్మద్ ను వివరణ కోరగా ఈ కార్యాలయం గతంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ క్వార్టర్ గా ఉపయోగించారని, ఆ తర్వాత ఇది వినియోగంలో లేదని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మించేందుకు నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించామని చెప్పారు.

## కట్టుదిట్టమైన భద్రతలో ఈవీఎం గోదాం

### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.బుధవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే ఈవీఎం గోదాంలోని ఈవీఎంలను తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, నాగేంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నాయకులు శంకర్, కాంగ్రెస్ నాయకులు త్రినాథ్, సిపిఎం నాయకులు పరమేశ్వర్ చారి, బీజేపీ నాయకులు కుమారస్వామి, బీ ఆర్ ఎస్ నాయకులు జమీల్, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 10(నినాదం):** మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన దేవిరెడ్డి మధుకిరణ్ రెడ్డి ఇంటి నుండి పోయి 14రోజులైనా రాలేదని తల్లి ఫిర్యాదు చేసిందని రూరల్ ఎస్ఐ మ్. లక్ష్మయ్య బుధవారం విలేఖరులకు తెలిపారు. గత సంవత్సరం క్రితం తన తండ్రి చనిపోయిన తర్వాత మనస్థాపానికి గురై మతిస్థిమితం సరిగా లేక అప్పుడప్పుడు ఇంట్లో చెప్పకుండా రెండు మూడు రోజులు ఇక్కడికో వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడని అదేవిధంగా గతంలో రెండు మూడు సార్లు పోయి వచ్చినాడని అలాగే ఆగస్టు 27న ఉదయం 8 గంటల సమయంలో తన తల్లితో అమ్మమ్మ ఊరైన పెద్దదేవులపల్లికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి ఎక్కడికో వెళ్లిపోయినాడని అతని గురించి చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతికినా గాని అతని ఆచూకీ లభించలేదని తెలిపారు. తల్లి దేవిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమని తెలిపారు.

# మానవ తప్పిదం అత్యాశ వల్లే సైబర్ నేరాలు

**సైబర్ నేరాలపై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచన**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10(నినాదం):** మానవ తప్పిదం, అత్యాశ వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాలపై సైబర్ పోలీసు వారియర్స్ ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్టేషన్లలో పనిచేస్తున్న సైబర్ పోలీసు వారియర్స్,సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలును నివారించడం, చేదించడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ పోలీసు వారియర్స్ కు టీ షర్టులు అందజేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ వారియర్స్ గా చేస్తున్న వారి అనుభవాలు పనితీరు గురించి తెలుసుకున్నారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, కావున సైబర్ వారియర్స్ రెగ్యులర్గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరాలపై జిల్లా ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో సమన్వయంతో పని చేస్తూ సోషల్ మీడియాలో అనుమాదస్పద కంటెంట్ పై నిఘా ఉంచడం, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను కూడా సమర్థవంతంగా చేయాలని, సైబర్ వారియర్స్ తమ బాధ్యతను నైతికంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మహేశ్వరరావు, సైబర్ క్రైమ్ ఎస్సై రవి ప్రకాష్, డిసిఆర్బీ ఎస్సై తిరుపతిరెడ్డి, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలి**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం):** గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, విద్యార్థులు మాత్రం బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టర్ వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్దారం గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల విద్యార్థినులకు ఎలుకలు కరిచాయి అనే అంశంపై కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.ఎలుకను చూశాము కానీ అది మాకు కరిచిందని అనుకోవడం లేదని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. అనుమానం వ్యక్తం చేయడంతో ఆర్.బి.ఎస్.కె మెడికల్ డాక్టర్ ముందస్తు చర్యగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టి.టి. ఇంజెక్షన్లు ఇప్పించడం జరిగిందని, మాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ దృష్టికి విద్యార్థులు చెప్పారు. ఏడుగురు విద్యార్థులు ఒకే గదిలో పడుకున్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా లేదు ముగ్గురు ఒక గదిలో మరో నలుగురు వేరే గదుల్లో పడుకున్నామని అదికూడా మంచాలపైనే పడుకున్నట్లు విద్యార్థులు సమాధానం ఇచ్చారు. గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ అవసరమని,



అదేవిధంగా సెప్టిక్ ట్యాంకు నిర్మిస్తే బావుంటుందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు తరగతి గదిలో కొన్ని ప్రశ్నలు బోర్డుపై ఇచ్చి సమాధానం రాబట్టారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశం చెప్పారు. గురుకుల పాఠశాలలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని కానీ తల్లిదండ్రులకు, గురుకుల పాఠశాలకు మంచిపేరు తెచ్చేవిధంగా బాగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



**ఎల్కతుర్తి: సెప్టెంబర్10(నినాదం):** ఎల్కతుర్తి మండల మార్కెట్ యార్డు తొలి పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఎల్కతుర్తి కేంద్రంలోని తాత్కాలిక భవనం లో మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుకినె సంతాజీ, వైస్ చైర్మన్‌గా బొక్కల స్రవంతి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లుగా గొడిశాల రాజయ్య, బచ్చు బాపురావు, రామోజు మొండయ్య, ఘనబోయిన కొమురయ్య, మాలోతు జగన్, దాట్ల ప్రవీణ్, అబ్బరబోయిన రాజయ్య, జోడుముంతల వెంకటస్వామి, ఎస్ కే హకీంపాషా, ట్రేడర్ గా బండి సుధాకర్, బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యవర్గ నియామకం పూర్తిగా నిబంధనలకు లోబడి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చేపట్టామన్నారు.

## రాజరాజేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించుకున్న హైదరాబాద్ వాసులు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి వారిని హైదరాబాద్ వాసులు బుధవారం ప్రత్యేకంగా దర్శించుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ (సంపంగి టైగర్స్ టీం) సభ్యులు సుమారు 40 మంది ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. వారి వెంట ఆలయ ధర్మకర్త తాటిపెల్లి సుదర్శన్ తదితరులు ఉన్నారు. దేవాలయ పూజారి పెండోట మురళీమోహనాచారి భక్తుల తరపున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. హైదరాబాద్ భక్తులు మాట్లాడుతూ నల్లబెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం విశిష్టతను తెలుసుకుని ఇక్కడికి రావడం మాకు ఎంతో ఆనందం కలిగించింది. కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసే ఈ దేవాలయం జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలి అని అభిప్రాయపడ్డారు. దేవాలయ విశిష్టత పరిసర గ్రామాలకే కాకుండా, ఇతర జిల్లాలు మరియు రాష్ట్రాలకు కూడా చేరుకోవడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

**మండల విద్యాధికారి మండల రవీందర్‌రెడ్డి**

**మహాముత్తారం, సెప్టెంబర్ 10(నినాదం):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి అన్నారు ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో సూర్య కిరణ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సాంబ శివ రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి ఎం ఈ ఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి తల్లి దండ్రులు ఉపాధ్యాయుల కలలు నిజం చేయాలని క్రమ శిక్షణ పాటిస్తూ ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని అన్నారు. సేవా గుణంతో సూర్య కిరణ్ సొసైటీ ఫౌండర్ తూడి విద్యా సాగర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలకు అన్ని రకాలుగా వనరులను సమకూర్చుతున్న వీరి సేవలు ఎనలేనివి అన్నారు. వివిధ పాఠశాలలకు సైన్స్ మెటీరియల్ స్పోర్ట్స్ డ్రెస్ విజ్ఞాన విహార యాత్రలు సైకిల్స్ పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. మాజీ మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి కృషి తోనే ములుగు పల్లి పాఠశాలకు గత మూడు ఏళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి, తూడి విధాసాగర్ రెడ్డి, డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ తిరుపతి,



మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, మాజీ ఎం పి టి సి రాద రాజయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం కొంకల గీత రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సక్కరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్, నాగరాజు, సంపంగి సదయ్య పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలోని రామాలయం వద్ద తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షులు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు నాగిలి మొగిలి, బిసి సంఘాల జిల్లా అధ్యక్షులు సిహెచ్. కుమారస్వామి, నల్లబెల్లి మాజీ ఎంపీటీసీలు వైనాల వీరాస్వామి, జయరాజు, మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు రాజారాం, బిసి సంఘాల గ్రామ అధ్యక్షులు సామల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తిని మహేష్, సిపిఎం పార్టీ మండల నాయకులు బొడిగె సమ్మయ్య, భూస సదయ్య, రజక సంఘం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి అశోక్, నల్లబెల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వైనాల రాజు, గ్రామ రజక సంఘం నాయకులు వైనాల సార మల్లయ్య, జంపయ్య, వీరస్వామి, రాయరాకుల రమేష్, జక్కయ్య, వైనాల మధు, లెంకలపల్లి గ్రామ రజక సంఘం నాయకులు మామిండ్లపెల్లి రాజు, పరికి సత్యం, మామిడి బుచ్చయ్య, మండల నాయకులు గుమ్మడి వేణు తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన వైద్యం విద్యనందించండి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా**





**ఆసిఫాబాద్,సెప్టెంబర్10 ( నినాదం) :** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వైద్య విద్యనందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిని ఖుష్బు గుప్తా అన్నారు .బుధవారం ఐ.టి.డి.ఎ కార్యాలయం ఛాంబర్ లోని ఉమ్మడి జిల్లాల ఉపసంచాలకులు సహాయ గిరిజన సంక్షేమ అధికారు లతో ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ పై ప్రాజెక్టు అధికారిని సమీక్షి సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షణలు ఎన్ని చేశారని అడిగి తెలుసుకున్నారు,మొవాలడ్డు, విటమిన్ 'సి' ఐరన్ విలువ గల టాబ్లెట్లు విద్యార్థులకు సకాలంలో అందించే విధంగా చూడాలని ఆదేశించారు, వసతి గృహాలలో రిజిస్టర్లుసక్రమంగా నిర్వహించా లని పాఠశాలలో క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు, గిరిజన కోపరేటివ్ సొసైటీ ద్వారా ఆశ్రమ పాఠశాలలకు సరుకుల సకాలంలో అదే విధంగా చర్యలతో పాటు గిరిజన సహాయ సంక్షేమ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు వసతి గృహాలలో ఆవరణలో దోమల పొగ చేయిం చాల ని అన్నారు, ఆరో ప్లాంట్ పనితీరుపై ఆరా తీశా రు, ఏదైనా సమస్య ఉంటే రిపేరు చేయిం చాలని తెలిపారు, ప్రిన్సిపల్ రూంలో స్కూల్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఉండాలని తెలిపారు , ప్రతి పాఠశాల అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం ఫోటోలు కచ్చితంగా గ్రూప్ లో పొందపరచాలని సహాయ గిరిజన సంక్షేమ అధికారులను ఆదేశించారు, ప్రాజెక్టు అధికారిని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ డైట్ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని అన్నారు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ ఉపాధ్యాయులకు తెలుపాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగు నీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటగది పరిసరాలలో కూరగాయల నర్సరీ పెంచాలని, శానిటరీ నాప్కిన్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి తరగతి గదిలో వసతి గృహాలలో పై కప్పులను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని అధికారులను సూచించారు. ఉపాధ్యాయుల హాజరు శాతం పరిశీలిస్తూ ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులను తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉమ్మడి జిల్లాల గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు అంబాజీ,రమాదేవి, ఏటీడీఓలు, ఏ సి ఎం ఓ లు, తెలుగులో బాలికల సంరక్షణ అధికారినిలు, అదనపు వైద్య శాఖ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం శ్రేయస్సు కై ఎల్లప్పుడూ కృషి చేస్తా

**మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్**



**గోదావరిఖని సెప్టెంబర్ 10 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ 22 వ డివిజన్ అయోధ్యనగర్ లోని స్థానిక ప్రజలను మనాలి ఠాగూర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను ఆరా తీశారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వీధి రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతులు, పబ్లిక్ హెల్త్ మరియు తాగునీటి సరఫరా వంటి సమస్యలను వ్యక్తిగతంగా విని వాటిని గమనించి, తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా అయోధ్యనగర్ డివిజన్ లో ఇప్పటికే జరుగుతు న్న అభివృద్ధి పనులపై వివరాలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని, ప్రజల అంచనాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసే బాధ్యత తమదేనని అన్నారు. ప్రజల అభ్యర్థనలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికా రులతో చర్చించి వేగవంతంగా పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రామగుండం ప్రజ ల అభివృద్ధి, సంక్షేమం, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని మనాలి ఠాకూర్ అన్నారు.

## కళా ఉత్సవ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 10 (నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో జరిగిన కళాఉత్సవ్‌లో భాగంగా మంగళవారం జిల్లాస్థాయిలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో మంథని పట్ట ణం లోని గిరిజన బాలికల కళాశాలకు చెందిన విద్యార్థి నీలు జి.మానస, బి.అశ్విని, ఏ.వైష్ణవి, ఏ.సిందూజ జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ఇన్చార్జి ప్రిన్సి పాల్ అరుణశ్రీ, తెలిపారు. జిల్లాస్థాయిలో అత్యంత ప్రతిభ ను కనబరిచిన విద్యార్థినీ లు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభను చూపి విజయం సాధించాలని అరుణశ్రీ సూచించారు.

## ఇన్సాస్ ఆయుధం దొంగతనం : ఇద్దరు యువకులు అరెస్టు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం, ఎలుకపల్లి గ్రామానికి చెందిన దుబ్బుల రాకేష్ (22) అతని సోదరుడు ఉమేష్ ఇన్సాస్ ఆయుధం, మ్యాగ్జిన్లు, బుల్లెట్లు దొంగలించినందుకు ముంబై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. నిందితుడు రాకేష్ 2023లో నావిలో ఉద్యోగం సంపాదించి, 2025 ఫిబ్రవరి వరకు ముంబైలోని నావి శాఖలో విధులు నిర్వహించాడు. అనంతరం బదిలీపై కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈనెల సెప్టెంబర్ 6న రాకేష్, ముంబైలోని నావి కేంద్రానికి వెళ్లి, అక్కడి సెంట్రీ స్థలం నుండి తన సొంత సోదరుడు ఉమేష్ సహకారంతో ఒక ఇన్సాస్ ఆయుధం, 3 మ్యాగ్జిన్లు, 40 బుల్లెట్లు అక్రమంగా దొంగిలించారు. అనంతరం వీరు తమ స్వగ్రామమైన పెంచికల్పేట్ మండలం ఎలకపల్లి కి చేరుకున్నారు.ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపిన ముంబై క్రైమ్ పోలీసులు, ఆధారాలను సేకరించి, నిందితులు రాకేష్, ఉమేష్ లను బుధవారం వేకువజామున అరెస్టు చేశారు. వారి వద్ద నుండి ఇన్సాస్ ఆయుధం, 3 మ్యాగ్జిన్లు , 40 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముంబై క్రైమ్ పోలీసులకు సహకరించిన కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశ భద్రతకు సంబంధించిన ఆయుధాల దొంగతనం వంటి ఘటనలు అత్యంత తీవ్రమైన నేరాలనీ, ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని హెచ్చరించారు.

## మత్స్యకారులు చేపలు పట్టే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 10(నినాదం):** మత్స్యకారు లు చేపలు పట్టే పరిక రాలను సద్విని యోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సౌజన్యంతో మత్స్యకారులకు బోటు, వలలు, టార్చ్ లైట్ లు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు అందిస్తున్న ఐరన్, థర్మకోల్, ప్లాస్టిక్ బోట్లు, వలలు, టార్చ్ లైట్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విజయ వాహిని, చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ వారు చేపలు పట్టే వారికి అత్యాధునిక పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పరికరాలను మత్స్యకారుల కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద వివిధ వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, చేపలు పట్టి మార్కెట్ కు తరలించేంత వరకు స్టోరేజ్ కొరకు యంత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. నూతన పద్ధతిలో చేపల వేట నిర్వహించాలని తెలిపారు. అనంతరం పత్తి సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సి. ఈ. ఓ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ

**రజక సంఘంమండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు మార్చాలి**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (నినాదం):** తెలంగాణ సాయుధ, భూపోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిపెత్తందారుల అణిచివేతను ప్ర శ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సుల్తానా బాద్ రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ కొనియాడారు.పెద్దపల్లి జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని చాక లి ఐలమ్మ విగ్రహం వద్ద నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐల మ్మ వర్ధంతి వే డుకలలో భాగంగా విగ్రహానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులు అర్పించారు.అనంతరం నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, పెత్తందారుల అణచివేత ను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం భు క్తి కోసం విముక్తి కోసం పోరాడిందనిసాగుచేసే వా రికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తె లంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిట్టూరి అంజయ్య మాట్లాడుతూ,వీరనారి చాకలి ఐలమ్మ ర జక కులాల్లో పుట్టడం మేము ఎంత గర్వపడుతు న్నామని పడుతున్నాం కొనియాడారు.ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు నిట్టూరి రాజేశం,మాజీ పట్టణ అధ్యక్షులు మైసయ్య,నిట్టూరి అంజయ్య ,కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్, కృష్ణ, సంతోష్, నిట్టూరి ఓదలు ,అశోక్, పోషాలు, గణేష్, సతీష్, శ్రీ నివాస్,శంకర్,తోటపల్లి ప్రశాంత్ ,పెద్దపల్లి రాజు, ప్ర వీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం ఉల్లంఘిస్తే చర్యలు

**మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ**




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10(నినాదం) :** పని ప్రదేశాల్లో లైంగిక వేధిం పుల చట్టం(పోష్ యాక్ట్ 2013)ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి జి ల్లామహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు.బుధవారం సుల్తానాబాద్ మండ లకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ సిబ్బందికి అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు మహిళా సాధికార త కేంద్ర కోఆర్డినేటర్ ద యా అరుణ మాట్లాడుతూ, మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. లిం గ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగా లని, బేటీ బచావో బేటీ ప డావో ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఐ సి పి ఎస్ సిబ్బంది పి. నిర్మల,డి. వెంకటస్వామి మాట్లాడు తూ, పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, మాదకద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం గురించి తెలియజేశారు. చైల్డ్ లైన్ సిబ్బంది రమాదేవి, కల్పన మాట్లాడుతూ, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చ ట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధిం పుల చట్టం, అం గన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, షి టీం సేవలు, మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కనిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత బండారి కమలాకర్‌కి ఘన సన్మానం



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10(నినాదం):** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బెస్ట్ లెక్చరర్ అవార్డు పొందిన సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల బండారి కమలాకర్ ను బుధవారం శ్రీవాణి కళాశాలల అధ్యాపకులు,సిబ్బంది ఘనం గా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్ర హీత ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లా డుతూ , నేను ఈ స్థాయికి రావడానికి కారణమైన ప్రతి ఒ క్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ బాలసాని శ్రీనివాస్, మిగతా టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో రేపు వాహనదారులకు దారి మళ్లింపు



**గోదావరిఖని సెప్టెంబర్ 10 (నినాదం):** గోదావరిఖనిలో హై టెన్షన్స్ వైర్ల తొలగింపు పనుల కారణంగా, రేపు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు వాహనదారులకు దారి మళ్లింపు ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. మంచిర్యాలకు వెళ్లే భారీ వాహనాలను మున్సిపల్ చౌరస్తా నుంచి, మంచిర్యాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలను మిలీనియం కోటర్స్ క్రాస్ నుంచి ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా మీదుగా మళ్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**మంథనిలో మహనీయులను కనబడకుండా చేసింది ఎమ్మెల్యే కుటుంబమే**

**సమాజం కోసం ఏమి చేయని వాళ్ల నాయన విగ్రహాలకు మొక్కుమంటుండ్లు**

**మహనీయుల చరిత్ర తెలిసిన రోజు మీ కుర్చీలు కదిలిపోక తప్పదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని టౌన్ సెప్టెంబర్ 10 (నినాదం):** తెలంగాణలో తొలి భూ పోరాట వనిత నిజాం రజాకార్ల అరాచ కాలను బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలో ని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహనీయులను గౌరవించని, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయని పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయులను వెలికితీస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామనిచెప్పి కనీసం విగ్రహాన్నిశుభ్రం చేయలేదన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు మహనీయులపై ఎలాంటి భావన ఉందో అర్థం అవుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో మహనీయులను కనబడనీయకుండా చేసింది ఎమ్మెల్యే కుటుంబమేనని ఆయన అన్నారు. మహనీయుల గురించి వాళ్ల వెంట ఉండేవాళ్లకు అర్థం కాకపోయినా ఈ సమాజానికి అర్థం అవుతుందని తపన పడుతున్నామని అన్నారు. ఈనాడు సోషల్ మీడియా, యూట్యూబ్‌లతో మహనీయుల చరిత్రను దాచిపెట్టాలన్నా దాగే పరిస్థితులు లేవని, సామాన్యులకు అర్థం అవుతుందన్నారు. మహనీయుల చరిత్ర తెలిసిన రోజు మీ కుర్చీలు కదలక తప్పదని ఆయన హెచ్చరించారు. జైపాల్‌రెడ్డిలాంటి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్న ముఖ్యమంత్రికి చాకలి ఐలమ్మలాంటి పోరాటయోధురాలు విగ్రహాలు ఎందుకు పెట్టడం లేదని, మంథనిలో మంథని ఎమ్మెల్యేకు చూడబుద్ధికావడం లేదా అని ప్రశ్నించారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముట్టుకోరు...పూలు వేయరు అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకోవడం లేదని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఈ కులాలను వాడుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ సమాజానికి ఏం చేయని మీ నాయన విగ్రహాన్ని పూజించాలని, మొక్కాలని చెప్తున్నారని, ఇంటింటికో విగ్రహం పెట్టుకున్న వాళ్లకు పదవులు ఇస్తామనడం ఏం నీతి అని ప్రశ్నించారు. మహనీయుల వర్ధంతి జయంతులను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొప్ప నిర్వహించడంతో పాటు వారి చరిత్రను చాటి చెప్తామని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య



**ధర్మారం సెప్టెంబర్ 10 (నినాదం) :** మండలంలోని మల్లపూర్ గ్రామానికి చెందిన రేవల్లే మధుసూ దన్ ఆర్థిక ఇబ్బందులు తాల లేక తమ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడని అతని తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం ఎన్నిక



**ధర్మారం సెప్టెంబర్10 (నినాదం) :** మండలంలోని కొత్తూరు గ్రామంలో మున్నూరు కాపు సంఘాన్ని ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంటూరు ప్రతాప్ ఉపాధ్యక్షుడిగా కడారి అంజయ్య ప్రధాన కార్యదర్శిగా మామిడి అంజయ్య క్యాషియర్ మామిడి చెందు సహాయ కార్యదర్శి మామిడి సంజీవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన కార్యవర్గానికి కాపు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## అనగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**



**గోదావరిఖని సెప్టెంబర్ 10 (నినాదం):** గోదావరిఖని పట్టణంలో స్థానిక కోర్ట్ చౌరస్తా చాకలి ఐలమ్మ సర్కిల్ వద్ద గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని అదేవిధంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్ర భావిత రాలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు నడవాలని చాకలి ఐలమ్మ రజక జాతిలో పుట్టినందుకు గర్విస్తున్నామని ఇంతటి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలిసే విధంగా మహిళా యూనివ ర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి హృదయ పూర్వకంగా రజక జాతి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అదేవి ధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐల మ్మ స్ఫూర్తిని భావిత రాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ సమా జంలో మన గౌర వం దక్కే విధంగా ఆత్మగౌరవంగా బ్రతకడానికి ప్రతి ఒక్క రూ ఐక్యంగా ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రజక బిడ్డలకు ఏ కష్టం వచ్చినా ముందుంటా మని హామీ ఇచ్చారు. రజక సం ఘం పెద్దపెల్లి జిల్లా అధ్య క్షులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి బీజేపీ నాయకులు కొండ పర్తి సంజీవ్ మాజీ కార్పొరేటర్ ముస్తఫా గోదావరిఖని పట్టణ రజక సంఘం నాయకులు జనగాం సాయిలు బండి లక్ష్మణ్ బస్తీ పెద్ద మనుషులు గూడెపు రామచందర్ జాలిగం ఐలయ్య లింగమూర్తి పోచ య్య వడ్లూరి దేవయ్య రావుల రమేష్ మామిడి కుమార్ పైడి రాజయ్య ముఖ్యర శ్రీనివాస్ నేరెళ్ల రవీందర్ మామిడి మహేందర్ శంకర్ రాజయ్య బస్తీ పెద్ద మను షులతో పాటు జిల్లా రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామపంచాయతీలో అవినీతిపై డీఎల్పీఓకు ఫిర్యాదు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం) :** గత ఐదు సంవత్సరాలలో డబ్బా గ్రామపంచాయితీలో జరిగిన అవినీతి పై చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామస్తులు బుధవారం డిఎల్పిఓ కు ఫిర్యాదు చేశారు. గత ఐదేళ్ల కాలంలో మరుగుదొడ్లు ఇంకుడు గుంతల బిల్లులలో అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఆరో పించారు. కాగజ్ నగర్ డివిజన్ లోని మండలాల పర్యవేక్షణలో భాగంగా బుధవా రం చింతలమానెపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో డిఎల్పిఒ ఉమర్ హుస్సేన్ కు డబ్బా గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. డబ్బా గ్రామపంచాయితీలో గత 2018వ సంవత్సరం నుంచి 2024వ సంవత్సరం వరకు పనులు చేయకుండానే ఎంబీలు సృష్టించి బిల్లులను లేపారని, గ్రామ పంచాయితీ అభివృద్ధికోసం డబ్బా గ్రామపంచాయితీకి వచ్చిన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల కోసం వచ్చిన నిధులు, ఇంకుడు గుంతల బిల్లులలో పూర్తిగా అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించి అవినీతి సొమ్మును తిరిగి రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మరుగుదొడ్లు నిర్మించి పూర్తి చేసినా బిల్లులు రాలేదని, వారికి వెంటనే బిల్లులు చెల్లించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులతో పాటు బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ ను ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ నాయకులు యూత్ కాంగ్రెస్ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి సంతోష్ డోంగ్రె, చింతలమానెపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుమిడి సాగర్, డబ్బా గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కుమురం నాగేష్, డబ్బా గ్రామ భాజపా నాయకులు దోని ప్రకాష్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన గ్రంథాలయ, మార్కెట్ చైర్మన్‌లు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (నినాదం):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురా లు చాకలి ఐలమ్మకు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు బుధ వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా ని వాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ,తెలంగాణ సాయుధ పోరాటం బీసీ మహిళా అయిన ఐలమ్మ పోరాటం వెలకట్టలేని దని అన్నారు. సరైన అక్షరాస్యత లేని సమయం లో కూడా ఒక మహిళా నైజాం సైన్యానికి భయ పడకుండా వీరోచితంగా పోరాటం చేసిందని తెలి పారు.ఈనాటి యువతి యువకులు ఐలమ్మ పో రాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, రఫీక్, దేవేందర్ కుమార్ తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం



**మంథని, సెప్టెంబర్ 10 (నినాదం) :** మంథని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బీ. శ్యామల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో ఎస్ టీ ఒక్క సీటు, ఓసి ఒక్క సీటు, 6వ తరగతిలో బీసీ ఒక సీటు ఖాళీగా ఉన్నట్లుగా ఆమె తెలిపారు. అర్హత, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## రాష్ట్రంలోనే ఆదర్శంగా నిర్మాణం ఉండాలి: మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నలగొండ ప్రతినిధి, సెప్టెంబర్10 (నినాదం):** నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 ఎకరాల్లో అధునాతన హంగులతో,ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. అందులో 1లక్ష 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్, అడ్మిని స్ట్రేషన్ బిల్డింగ్స్ 4బ్లాకులుగా నిర్మిస్తున్నామన్నారు. దీంతో పాటు స్టాఫ్ క్వార్టర్స్,డైనింగ్ హాల్,ఇతర నిర్మాణ పుట్టింగ్స్ పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలనీ నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ రెసిడెన్షియల్ స్కూల్ దోహద పడేనుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణం జరగాల న్నారు. ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటికంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలని, రాష్ట్రంలోనే నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఆదర్శంగా ఉండాలని,అందుకు అనుగుణంగా అధికారులు, వర్క్ ఏజెన్సీ మనసుపెట్టి పనిచేయాలని మంత్రి సూచించారు. 9 నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణ



పనులు పూర్తి చేయాలనీ మంత్రి స్పష్టం చేశారు. వారి వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# తల్లిని పట్టించుకోని కొడుకులకు కౌన్సెలింగ్

## కలెక్టర్ ఆదేశాలతో ఇంటిని సందర్శించిన అధికారులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 10 (నినాదం):** ఇల్లందకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కళ్లెం అమృతమ్మని 10సంవత్సరాలుగా కొడుకులు పట్టించుకోవడం లేదని హుజురాబాద్ ఆర్డిఓకి ఫిర్యాదు చేయగా బుధవారం భోగంపాడు లో అమృత మా ఇంటిని సందర్శించి కొడుకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కళ్లెం అమృతమ్మ భర్త చిన్న రాజిరెడ్డి దాదాపు 10 సంవ త్సరాల క్రితం మరణించారు. భర్త మరణించిన తరువాత అమ్మ తమ్మ తన ఇద్దరు కొడుకులు కళ్లెం తిరుపతిరెడ్డి, కళ్లెం శ్రీనివాసరెడ్డి నుండి ఎలాంటి ఆదరణ



పొందక, ఎడ్లదొడ్డిలో జీవనం కొనసా గిస్తున్నారు.

ఈ నేపథ్యంలో అమృతమ్మ గతంలో ఆర్డీవోకి ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, ఆర్ఐ నాగరాజు, పోలీస్ కాని స్టేబుల్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్వైజర్ జ్యోతి, సఖి కౌన్సిలర్ పద్మావతి, డిహెచ్ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ కవిత కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఘటన పట్ల అధికారులు పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పిం చనున్నారు. మహిళా సంక్షేమ విభాగం అమృతమ్మ కి సహాయం చేయడానికి తగిన చర్యలు చేపట్టనున్నారు..

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ప్రభుత్వమెడికల్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన**
**అత్యాధునిక వసతులతో 21ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నినాదం):** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోనాణ్యతతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టర్ బల్లెపల్లిలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను పరిశీలించారు. కళాశాల భవనం, విద్యార్థుల మరియు ప్రొఫెసర్ల వసతి గృహాలు, రహదారులు, ప్రహరీ గోడ, ప్రధాన రహదారిలో ఆర్చ్ నిర్మాణం వంటి పనుల పురోగతిని సమీక్షిం చారు. ఇంజనీరింగ్ అధికారులతో వసతుల ఏర్పా ట్లపై సమగ్ర సమాచారం సేకరించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఖమ్మం నియోజకవర్గంలో ప్రతిపాదిత యంగ్ ఇండియా స్కూల్ప్రాంగణాన్ని సందర్శించారు. సుమారు 21 ఎకరాల విస్తీర్ణంలో 3వేల విద్యార్థులకు తగిన వస తులతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశా లను నిర్మించేందుకు రూపొందించిన మ్యాప్‌లను, క్షేత్ర స్థాయి ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లా డుతూ సకాలంలో నాణ్య మైన నిర్మాణ పనులు పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల ఉపయోగానికి అందుబాటులోకి తేవాలని, సమీ కృత రెసిడెన్షియల్ పాఠశాలలు పేద పిల్లల భవి ష్యత్తుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్య క్రమంలో ఆర్అండ్ బిఇఇ పవార్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, రఘునాధపాలెం తహసి ల్దారు శ్వేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంకుస్థాపన

## సుడా నిధులు 15 లక్షలతో పనులు ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 10(నినాదం) :** శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు బుధవారం రోజున ప్రారం భించామని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు.కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు పూలే అభిమానులు ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకాకుండా శాతవాహన



యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి చాంద్, మల్లికార్జున్,వరాల నర్సింగం అస్థాపురం తిరుమల, ఊరడి లత, సుతారి లచ్చన్న,నాగి అశోక్,స్వప్న, శ్రీధర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న, బూర్గుపల్లి రవీందర్,పిట్టల నర్సయ్య,పిఎల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

## పట్నం మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 (నినాదం) :** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులదేనని చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మం డలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతి థిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లా డుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారని, ధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్‌గా కూడా పని చేశారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుం టున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థు లను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి,పైచదువులకు ప్రోత్సహిస్తూ తల్లితం డ్రుల తర్వాత ఉపాధ్యాయులదే బాధ్యత తీసు కుంటున్నారన్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యు లు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపద్యాయులుగా 207 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఇవ్వడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యా యులే ముఖ్యమని,ఈసందర్భంగా అందరికి అభి నందనలు తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికి మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా



తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యారు లను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువు కు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం జరిగిందని, సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు.

చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లా డుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్థానం ఉపాధ్యాయులదేనని, మాడల్ స్కూల్స్ ,గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పా టు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చినతర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వ డం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయు లేనని, ఎదుటి వారిని గౌరవించే ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించేది విద్యను బోధించే ఉపా ధ్యాయులేనని, సమాజంలో పెరుగుతున్న చెడు రుగ్మతలను పారద్రోలాడనికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, విద్యార్థి జీవితంలో ఉపా ధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యా ర్థులు జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుని బోధనలు ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమేనని, మనకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే మనందరికి జ్ఞానం, విలువలు అబ్బినవని, మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలని, విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, విద్యా వేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందని, అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయా నంద్ గుప్తా అన్నారు.

అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన 207 మంది ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపా ధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శు భవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

NINADAM CINEMA



## వివాదంలో నయనతార

# డాక్యుమెంటరీ

## చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు

లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివా దంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యు మెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు



సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.

# కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శి

## చిత్ర విజయంతో సూపర్ ఫీమేల్ హీరోగా ప్రశంసలు

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కళ్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు- వసూలు చేస్తోంది. దీనిపై కళ్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కళ్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.

## మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్

# ఓ పెద్ద అనుభూతి

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం




సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్ పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తేజ సమాధానమిచ్చారు.

## కిష్కిందపురి నచ్చకుంటే

# చిత్రసీమ వదిలేస్తా

## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా - ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫీల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి బెల్లం స్టార్ మాటలు ఎంతవరకు నిజమవుతాయో రెండు రోజుల్లో తెలుస్తుంది.

# మెగాస్టార్‌ను కలుసుకున్న పూరిసేతుపతి బృందం

అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా ప్రాజెక్ట్ 'పూరి సేతుపతి'. విజయ్ సేతుపతి హీరోగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌లో టబు హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవే గంగా షూటింగ్ జరుపుకుంటు-ండగా.. తాజాగా ఈ చిత్రయూనిట్ మెగాస్టార్ చిరంజీవిని కలుసుకుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం అనిల్ రావిపూడితో కలిసి మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమాను తెరకెక్కిస్తు న్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుండగా.. ఈ సినిమా పక్కనే షూటింగ్ జరుపుకుంటు-న్న 'పూరి సేతుపతి' టీ-మ్ చిరుని కలుసుకుని ఆశీస్సులు తీసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోను చిత్రబృందం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇందులో నటు-లు చిరంజీవితో పాటు- విజయ్ సేతుపతి, టబు, నయనతార, ఛార్మీ తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787